ప్రజాశక్తి
గురువారం 9 మార్చి 2023 8 పేజీలు




ఎన్‌టిఆర్ కృష్ణా




విజయవాడ లెనిన్ సెంటరులో వివిధ సంఘాల ప్రదర్శనలో మహిళలు; మచిలీపట్నం జడ్‌పి కార్యాలయం వద్ద తాడులాడుగు పోటీల్లో జడ్‌పి చైర్‌పర్సన్ హారిక



# సమానత్వం కోసం పోరాటం : నేతల పిలుపు

సమానత్వం కోసం ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. మహిళలకు రక్షణ కల్పించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సదస్సులు, కొవ్వొత్తుల ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించారు. ఐద్వా, ఐద్వా, సిఐటియు, ఐసిఇయు, యుటిఎఫ్ తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లోని మహిళలను ఘనంగా సత్కరించారు.

వార్త మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో

# నేడు విఎంసి బడ్జెట్ సమావేశం

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరపాలక సంస్థ 2023-24 సంవత్సరం బడ్జెట్ సమావేశం గురువారం ఉదయం 10.30 గంటలకు మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరుగుతుంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆదాయాలు, ఖర్చులపై చర్చించనున్నారు. 2022-23 సవరించిన బడ్జెట్‌పైనా చర్చ జరుగుతుంది. మున్సిపల్ నిబంధనల ప్రకారం బడ్జెట్ సమావేశానికి రెండు వారాలు ముందుగా వివరాలను సభ్యులకు అందజేయాల్సి ఉంది. దానిని సమగ్రంగా అధ్యయనం చేసి, ప్రతి పద్దుపై సమావేశంలో చర్చించి, ఆమోదించాల్సి ఉంది. కానీ దీనికి భిన్నంగా గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి సమావేశానికి కేవలం వారం రోజుల వ్యవధిలోనే బడ్జెట్ కాపీలను సభ్యులకు పంపిణీ చేయడం గమనార్హం. దీనిపై టిడిపి, సిపిఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.


వార్త మెయిన్ పేజీలో

కిడ్నాప్ గురైన షేక్ సుభాని, ఫేక్ ఆరిష్, చరణ్; పోలీసులు అదుపులో జగ్గయ్యపేటకు చెందిన శిల్ప., విజయవాడకు చెందిన రంజిత్

# మహారాష్ట్రలో బాలురు కిడ్నాప్ ఎన్టీఆర్ జిల్లాలో ముగ్గురి ఆచూకీ లభ్యం

# వేగా జ్యూయలరీ షోరూమ్ ప్రారంభం

## నటులు బాలకృష్ణ, ప్రగ్యా జైస్వాల్ సందడి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బృందావన్ కాలనీలోని నందమూరి రోడ్డులో వేగా జ్యూయలర్స్ షోరూమ్‌ను బుధవారం ప్రముఖ సినీ నటులు, శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ, హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ ప్రారంభించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ విజయవాడ నగరంలో అత్యాధునిక సదుపాయాలతో బంగారు ఆభరణాలను అందరికీ అ oదించేందుకు వేగా జ్యూయలరీ షోరూమ్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బంగారం కొనడం భావి తరాలకు తరగని సంపద అని, అన్నారు. ఈరంగంలో రెండు దశాబ్దాల కాలంగా ఖాతాదారుల విశ్వాసం, చూరగోన్న వేగా జ్యూయలర్స్ అన్‌స్టాపబుల్ అన్నారు. వేగా జ్యూయలరీ సంస్థ డైరెక్టర్ వనమా నవీన్‌కుమార్ మాట్లాడుతూ అందరి అభిమానంతో నేడు నూతన షోరూమ్ ప్రారంభించినట్లు తెలిపారు. తెలుగువారి నగల విశిష్టతను దేశం నలుమూలలా చాటాలనే సంకల్పంతో దేశంలోని ప్రముఖ నగరాలలో వేగ జ్యూయలర్స్ ప్రారంభించాలని ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. షోరూమ్ ప్రారంభం సందర్భంగా ఆభరణాలపై పలు రాయితీలను అందిస్తున్నామని తెలిపారు.

షోరూమ్‌ను ప్రారంభిస్తున్న బాలకృష్ణ, ప్రగ్యా జైస్వాల్



# తండాలకు స్వచ్ఛనీరు ఎండమావేనా?

- అమలుకు నోచని రూ.30 కోట్ల ప్రాజెక్టు
- పెరుగుతున్న కిడ్నీ వ్యాధి బాధితులు
- తాత్కాలిక చర్యలతో కాలయాపన

**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లాలో కిడ్నీ వ్యాధులతో సతమతమవుతున్న ప్రాంతాలకు శాశ్వత ప్రాతిపదిన సురక్షిత మంచి నీటిని అందించడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. జిల్లాలో అత్యధికంగా కిడ్నీ బాధితులు ఉన్న ఎ.కొండూరు మండలంలోని గిరిజన తండాలకు కృష్ణానది నీటి సరఫరా చేస్తామని చెబుతున్నా ఆచరణలో అమలుకు నోచుకోవడంలేదు. ఈమండలంలో సుమారు 15 వరకు గిరిజన తాండాలున్నాయి. వీటిల్లో దాదాపు 15వేల మంది వరకు గిరిజనులు నివాసం ఉంటున్నారు. కిడ్నీవ్యాధి బాధితుల్లో 90 శాతానికిపైగా వీరే ఉన్నారు. ప్రస్తుతం మండలంలో సుమారు 14 మంది వరకు డయాలిసిస్ చేయించుకుంటుంటున్నారు.

**పెండింగ్‌లోనే ప్రతిపాదనలు**

గిరిజన తండాలకు శాశ్వత ప్రాతిపదికన కృష్ణా నీటిని అందించాలనే ఉద్దేశంతో గతంలో రూ.36 కోట్లతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. కానీ అది అమలుకు నోచుకోలేదు. ఈనేపథ్యంలో ఇటీవల సుమారు రూ.30 కోట్లతో మరో ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దీని ద్వారా గిరిజన తండాలతో పాటు ఇతర గ్రామాలకు కూడా కృష్ణా నీటిని అందించాలని నిర్ణయించి రెండేళ్లలో పూర్తి చేసేలా ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపారు. దీని ప్రకారం పైపులైన్ల ద్వారా కృష్ణా నీటిని సరఫరాకు నిర్ణయించారు.



మైలవరం మీదుగా రెడ్డిగూడెం మండలం కుడుపా వద్ద ఉన్న రిజర్వాయర్‌కు కృష్ణానీటిని పైపులైన్ల ద్వారా తరలిస్తారు. అక్కడ నుంచి పైప్‌లైన్ల ద్వారా ఎ.కొండూరు మండలంలోని తండాల్లో గల వాటర్ ట్యాంక్‌లను నింపుతారు. ట్యాప్‌ల ద్వారా ఇంటింటికి మంచి నీటిని అందించే ఈ ప్రణాళికను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ రూపొందించింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అంచనాలు తయారు చేశారు. తొలుత రూ.25 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. అయితే ప్లాన్ సరిగా లేనందు వల్ల కుడుపా నుంచి నీటిని సరఫరా చేయాలనే ఉద్దేశంతో కొత్త ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ ప్రాజెక్టుకు త్వరగా అనుమతులు వచ్చేలా చూడాలని గత నవంబర్లో ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనీ, ముఖ్య కార్యదర్శి ఎటి.కృష్ణబాబు, కమిషనర్ జె.నివాస్ దృష్టికి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తీసుకెళ్లారు. కానీ ఇంత వరకు అనుమతి మంజూరు కాలేదు. ఐదు నెలలుగా ఈ ప్రతిపాదనలు ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో అధికారులు తాత్కాలిక చర్యలతో కాలయాపన చేస్తున్నారు.

శ్రద్ధాంజలి



కీ॥శే॥ అల్లంశెట్టి సత్యనారాయణ గారు
జననం : 1-12-1951 మరణం : 25-2-2023
మంచికి మారుపేరుగా, ఆప్యాయతానురాగాలతో మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ... అశ్రునయనాలతో...
భార్య : అల్లంశెట్టి సులోచనదేవి
కుమారుడు - కోడలు - మనవరాలు
అల్లంశెట్టి రఘుబాబు - రమ్య - స్వప్న దీపిక
కుమార్తె - అల్లుడు - మనవడు, మనవరాలు
యర్రంశెట్టి రత్నకుమారి - సుబ్బారావు (లేటు) - వంశీకృష్ణ, శ్రావణి
తమ్ముడు - మరదలు
అల్లంశెట్టి గోపాలరావు - గీత
కుమారుడు - కోడలు - మనవరాలు
అల్లంశెట్టి ప్రదీప్ - అశ్విని- అద్వితి
మరియు కుటుంబ సభ్యులు

# రంగుల హరివిల్లు హోలీ : కలెక్టర్


హోలీ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ కుటుంబం


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెలంపల్లి, మేయర్ భాగ్యలక్ష్మి

**ప్రజాశక్తి-విజయవాడ** : రంగుల ఉత్సవం హోలీ పండుగ ప్రజల జీవితాలలో అనందమయ రంగుల హరివిల్లులను నింపాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు.హోళి పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, ఆయన సతీమణి ప్రశాంతి, తల్లి పార్వతి, కుమారుడు జివితేష్, కుమార్తె సిరిచందన, ఇతర బంధువులు సిబ్బందితో కలిసి నగరంలోని ఆయన నివాసంలో ఆనందోత్సవాల నడుమ హోళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ శ్రీ కృష్ణ భగవానుడికి ప్రీతి పాత్రమైన హోళి పండుగను మధుర, బృందావనం, నందగావ్ బర్సానాలలో ఘనంగా జరుపుకుంటారన్నారు. వసంత కాలంలో వాతావరణంలో కలిగే మార్పులు వలన విష జ్వరాలు సంభవిస్తాయని సహజసిద్ధమైన రంగు పొడులను జల్లుకోవడం వలన ఔషదంగా పనిచేస్తాయని పెద్దల నమ్మకం అన్నారు. గతంలో వ్యాధినిరోధక శక్తికి ఉపయోగపడుతుందని నమ్మకంతో సహజసిద్ధమైన రంగులలో నిమ్మ, పసుపు, కుంకుమ, బిల్వ పత్ర పొడులను మోదుగ పుష్పలను ముందురోజు నీటిలో నానబెట్టి వాటిని హోళి ఉత్సవంలో జల్లుకునేవారని అటువంటి సాంప్రదాయాన్ని నేటి తరం పాటించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు.

### హోళీ వేడుకల్లో ఎమ్మెల్యే, మేయర్

**ప్రజాశక్తి - వన్‌టౌన్** : స్థానిక 46వ డివిజన్‌లోని లంబాడీపేట ఏరియాలో వైకాపా ఎస్టీ సెల్ అధ్యక్షులు మురళి నాయక్ అధ్వర్యంలో బుధవారం హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొని రంగోలి నత్యాలు ఆడి ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, వైసీపీ నాయకులు రాయన నరేంద్ర, వెన్నం రజినీ తదితరులు పాల్గొన్నారు.

### నందిగామలో ఉత్సాహంగా హోలీ వేడుకలు

**ప్రజాశక్తి-నందిగామ** : నందిగామ పరిసర ప్రాంత గ్రామాలలో హెూలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్ద అని తేడా లేకుండా ఒకరి మీద ఒకరు రంగులు వేసుకుంటూ మిఠాయిలు పంచారు.ప్రతి క్షణంఅస్వాదిస్తూ ఆనందిస్తూ గడిపే జీవితంలో అన్ని రంగులు ఉంటాయి. ప్రతి ఒక్కరి జీవితం నిర్మలమైన ఉన్నతమైన ప్రేమతోఅభిమానంతో, ఆత్మీయతతో రంగుల మయం కావాలని పలువురు ఆశించారు.

## చలో ఢిల్లీని జయప్రదం చేయండి



**ప్రజాశక్తి-చందర్లపాడు** : ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయ వంతం చేయా లని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చను మోలు సైదులు అన్నారు. ప్రజా సంఘాల మండల సదస్సు వేల్పుల ఏసోబు అధ్యక్షతన చందర్లపాడు సుందరయ్య ఆఫీస్ నందు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా చనుమోలు సైదులు మాట్లాడుతూ బి.జె.పి అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజా సంపదనంతా పెట్టుబడుదారులు, కార్పొరేట్లుకు దోచి పెడుతుందనీ, దేశ ప్రజలపై మరింత పన్నుల భారం మోపి మధ్య తరగతి సామాన్య ప్రజలు జీవించలేని స్థితి నెలకొందన్నారు. దేశ ప్రజలు కూడబెట్టుకున్న ప్రభుత్వరంగ ఆస్తులను తెగనమ్ము తున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తు 4 లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. దేశ యువత భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. ఆహార పదార్థాలు, నిత్యావసరాల సరుకుల మీద, పేద రైతులకిచ్చే వ్యవసాయ పరికరాల మీద జి.యస్.టి.ని ఎత్తి వేయాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై సుంకాలను తగ్గించాలని, అర్హులందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్యాకేజి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని తదితర డిమాండ్స్ తో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తుమ్మల నాగేశ్వరావు, కౌలు రైతుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సంధిపోగు లింగయ్య, ఏడుకొండలు, నాగినేని వెంకట రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ హుస్సేన్, సిఐటియు మండల కార్యదర్శి ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి : జడ్జి

**ప్రజాశక్తిలి-మైలవరం** : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక సివిల్ కోర్టు జడ్జి షిరిన్ అభిప్రాయపడ్డారు. మదర్ థెరీసా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని వెల్వడం గ్రామం దళిత వాడలో ఉచిత కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలకు న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో మహిళల కు మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ మహిళలు అభివద్ధి చెందే క్రమంలో సమాజంలో ఎన్నో ఒడిదుడుకులు, ఎదురవుతాయని వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. మదర్ థెరీసా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ, గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి ధర్మరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవి కుమార్,మాజీ అధ్యక్షులు బి.వెంకట్రావు,మహిళలు పాల్గొన్నారు.

## ధైర్యంగా ముందుకెళ్లాలి : జడ్జి లక్ష్మీరాజ్యం

**ప్రజాశక్తి- నందిగామ** : మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుండాలని నందిగామ సబ్ కోర్టు జడ్జి వి లక్ష్మీరాజ్యం పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి నందిగామ పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్జి లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ మహిళలు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగంటి జీవరత్నం అధ్యక్షతన జరిగిన సదస్సులో న్యాయవాదులు ఏజీపీ మట్టా ప్రసాదు కోర్టు రిటైనర్ రమేష్ సీనియర్ న్యాయవాది నందు శ్రీరామమూర్తి గుర్రాల వెంకటరత్నం వేల్పుల కిషోర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుబ్బారావు పాల్గొని మహిళా సాధికారత ఆవశ్యకతను వివరించారు. ఈ సరస్సులో పాలిటెక్నిక్ మహిళా కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు** : రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం మహిళలందరికీ సమాన హక్కు ఇచ్చారని, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఐపిసి 354 ప్రకారం వారిని కఠినంగా శిక్షించవచ్చని జగ్గయ్యపేట సివిల్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎం శోభారాణి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సర్పంచ్ వేల్పుల పద్మకుమారి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభపరిణామం

- విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి
- పలుచోట్ల ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**ప్రజాశక్తి-విజయవాడ** : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పింక్ ర్యాలీని పెద్ద ఎత్తున నిర్వహిం చారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన సైకిలింగ్, నడక కార్యక్రమం రాఘవయ్య పార్క్ వరకు నడిచింది. తొలుత ఈ కార్యక్రమాన్ని కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లతో కలిసి మేయర్ రాయన భాగ్యలక్ష్మీ పావురాలను ఎగరవేసి, జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పడిగిపాటి చైతన్య రెడ్డి, మైలవరపు రత్నకుమారి, శర్వాణీ మూర్తి , బిఎస్‌వి జానారెడ్డి, అదనపు కమిషనర్ (జనరల్) యం.శ్యామల, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, డిప్యూటీ సిటి ప్లానర్ (ప్లానింగ్) జుబిన్ శిరన్ రాయ్, వి.ఏ.ఎస్ డా.రవిచంద్, డైరెక్టర్ అఫ్ స్పోర్ట్స్ టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం** : ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఉప్పాల హారికరాముతో కలసి మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ గరికపాటి శ్రీదేవి, స్థానిక ఎంపిపి పాలడుగు దుర్గాప్రసాద్, జ్యోత్స్న , రెడ్డిగూడెం ఎంపిపి రామినేని దేవి, ప్రావణ్య, జికొండూరు ఎంపిపి వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ, మైలవరం ఎంపిపి ఇస్లావత్ ప్రసన్నరాణి, వైఎస్ఆర్ నాయకులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సన్‌రైజ్ హస్పటల్స్ విజయవాడ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం తేజవతి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వన్‌టౌన్** : మహిళలు ధైర్యంగా ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ఆల్ ఇండియా రేడియో విజయవాడ కేంద్రం సంచాలకులు డాక్టర్ శైలజ శ్యామలరావు అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఆ కళశాల సెమినార్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ శైలజాశ్యామలరావు 'డిజిటల్ ప్రపంచ సాంకేతికలు-మహిళల పాత్ర- అవశ్యకత' అంశంపై మాట్లాడారు. కార్యక్రమాన్ని ఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ రమాదేవి నిర్వహించారు. **ప్రజాశక్తి-వీరులపాడు** : మండలంలో జుజ్జూరు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ గ్రామాల చెందిన మహిళలతో గ్రామ సర్పంచ్ రామావతి కోటి అధ్యక్షతన సభ బుధవారం జరిగింది. అనంతరం పలువురు సర్పంచులకు, ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి, గూడెం మాధవరం ఎంపీటీసీ సీతామహాలక్ష్మి జమ్మవరం బోడవాడ ఎంపీటీసీ యాదాల సుజాత జిల్లా సమైక్య అధ్యక్షురాలు కార్ల రాణి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే జుజ్జూర్ ఇండియన్ బ్యాంకులో నిర్వహించిన వేడుకల్లో బ్యాంక్ మేనేజర్ రత్నకిషోర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గంపలగూడెం** : ప్రతి మహిళ హక్కులతో పాటు విధులు కూడా తెలుసుకొని ముందుకు సాగాలని గంపలగూడెం సర్పంచ్ కోట పుల్లమ్మ తెలిపారు. బుధవారం మహిళా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సత్కారాల కార్యక్రమంలో పాల్గొన్నారు. చీఫ్ మేనేజర్, మేనేజర్ టి శ్రీనివాసరావు, ఎస్ కనకదుర్గ మాట్లాడారు. అనంతరం మహిళలను సత్కరించారు. **ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్** : రాష్ట్రంలో మహిళలకు జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, అక్కచెల్లెమ్మలు ఆర్థిక స్థిరత్వం సాధించేందుకు అవసరమైన అన్ని మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో బుధవారం వేడుకల్లో మల్లాది విష్ణు పాల్గొని మాట్లాడారు. అనంతరం నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి సహా వైఎస్సార్ సీపీ మహిళ కార్పొరేటర్లు, పలువురు మహిళ నేతలను ఆయన ఘనంగా సత్కరించారు. వైసీపీ నగర మహిళ అధ్యక్షురాలు పిల్లి కష్ణవేణి, కార్పొరేటర్లు షాహినా సుల్తానా, అలంపూర్ విజయలక్ష్మి, ఇసరపు దేవీ, కొండాయిగుంట మల్లేశ్వరి, ఉమ్మడి రమాదేవి, బంకా శకుంతల, కుక్కల అనిత, మోదుగుల తిరుపతమ్మ, ఉద్దంటి సునీత, బాలి గోవింద్, శర్వాణీ మూర్తి, కొంగితల లక్ష్మీపతి పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - భవానీపురం** : స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా నలుమూలలు నుండి వచ్చిన మహిళ జెడ్పిటిసిలకు, విజయవాడ మేయర్‌కు, డిప్యూటీ మేయర్లకు, మహిళ కార్పొరేటర్లకు, మున్సిపల్ మహిళ చైర్‌పర్సనలకు, వైస్ చైర్‌పర్సన్లకు, మహిళ ఎంపిపిలకు, మహిళ జిల్లా అధ్యక్షురాలికి, జోనల్ ఇంచార్జులకు, ప్రపంచ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా సత్కారించారు. విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, వైకాపా మహిళ విభాగం జోనల్ ఇంచార్జ్ కొత్తపల్లి రజిని, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు సంపత్ విజితా మహిళా నాయకులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట** : జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ తెలుగు మహిళలు సీబీఎన్ కనెక్ట్ (వర్చువల్ సమావేశం) ఈవెంట్ ద్వారా బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పట్టణంలోని ఆమ్మాని కాలేజీ నందు జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిలుగా తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు హజరయ్యారు. గద్దె రాజ్యలక్ష్మి, కన్నెబోయిన రామలక్ష్మి, కంచెటి గీతారాణి, నాయని రజనీ, షేక్ సిరాజున్, కర్ల శాంతకుమారి, నోముల స్వప్న తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జగ్గయ్యపేట శాఖలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు సతీమణి, విజ్ఞాన్ హైస్కూల్ అధినేత తన్నీరు సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ సేవలను గుర్తించి మహిళలను శాలువాతో సన్మానించారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్** : గొల్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జడ్పీ మాజీ చైర్ పర్సన్ నల్లగట్ల సుధారాణి, విజయవాడ పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా హజరయ్యారు. నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు బొమ్మసాని జ్యోతి, మహిళా నేతలు సాదనాల వెంకటేశ్వరమ్మ, నర్రా క్రాంతి, నాదెళ్ళ నాగమణి, బలుమూరి నాగపద్మ, ఎస్. ఇంద్రాణి, గుణవతి, ధరణికోట విజయలక్ష్మి, కరిమికొండ శ్రీలక్ష్మీ, బాడిశ అంజనాదేవి పాల్గొన్నారు.

### మహిళా ప్రజాప్రతినిధులకు సన్మానం

**ప్రజాశక్తి-విజయవాడ:** మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక రాజీవ్‌గాంధీపార్కులో అధికార వైసిపి మహిళా కార్పొరేటర్లకు, ఆయా శాఖల్లోని అధికారులకు బుధవారం రాత్రి ఘన సన్మానం జరిగింది. విఎంసి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, ఆవుతు శ్రీశైలజతో కలిసి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మేయర్‌ను, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు మేరీ ప్రశాంతి, అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు వెంకటరత్నం తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కార్యాశీలుడు అల్లంశెట్టి సత్యనారాయణ

**● నేడు పోరంకిలో సంస్మరణ సభ**



సిపిఎం మాజీ సభ్యులు, పార్టీ శ్రేయోభిలాషి, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ డిజిఎం (అకౌంట్స్), పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన అల్లంశెట్టి సత్యనారాయణ ఉద్యమకార్యాశీలుడిగా గుర్తింపు పొందారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకి ప్రభునగర్‌లోని స్వగృహంలో గత నెల 25న ఆకస్మికంగా గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన ఆయన 1951 డిసెంబర్ 1న పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి (ప్రస్తుతం ఏలూరు జిల్లా)లో అల్లంశెట్టి పెరుమాళ్లు, నాగరత్నమ్మ దంపతులకు రెండో సంతానంగా జన్మించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోరాటపటిమ, సమాజం పట్ల సేవాభావం, ప్రకృతి పరిరక్షణ వంటి లక్షణాలన్నీ తల్లిదండ్రుల నుండే పుణికిపుచ్చుకున్నారు. ఆయన చింతలపూడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎస్ఎల్‌సి వరకు చదివారు. విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో పియుసి అభ్యసించారు. డాక్టరు కావాలనుకున్నా కుటుంబ బాధ్యతల రీత్యా బిఎస్ఎన్ఎల్‌లో టెలిగ్రాఫిస్ట్‌గా ఉద్యోగంలో చేరారు. అదేక్రమంలో విజయవాడ వన్‌టౌన్ ప్రాంతంలో సిఐటియు నాయకుడిగా, సిపిఎం సభ్యులుగా ఉన్నారు. విజయవాడ టెలికం శాఖలో సిపిఎం శాఖా కార్యదర్శిగానూ వ్యవహరించారు. పార్టీ విస్తరణకు కృషి చేశారు. ప్రజాసంఘాల కార్యకర్తలు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వారికి తోడ్పాటునందించే వారు. కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించే క్రమంలో ఆయన ఢిల్లీ స్థాయిలో ఉద్యమించి వారిని శాశ్వత ఉద్యోగులుగా నియమిం చేటట్లు చేశారు. దీని ప్రభావం వల్ల దేశవ్యాప్తంగా వేలాది మందిని ప్రభుత్వం క్రమబద్ధీ కరించింది. తరువాత బిఎస్ ఎన్ఎల్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాంలో సెంట్రల్ లెవల్ పరీక్ష రాసి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ఉద్యోగ రీత్యా ఢిల్లీ, బొంబాయి తదితర ప్రాంతాల్లో ఆయన పనిచేశారు. ఉద్యోగ బాధ్యతల్లో ఉండగా, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు, లంచగొండితనం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడారు. దీనికి ఉదాహరణే...మహారాష్ట్రలో ఉద్యోగం చేస్తునప్పుడు లక్షల రూపాయల్లో వచ్చిన ల్యాండ్‌లైన్ ఫోన్ బిల్లును ఎగవేసేందుకు శివసేన ఎంపి ప్రయ త్నించగా, సత్యనారాయణ కేసుపెట్టి ఆ ఎంపిని జైలు పాలు చేశారు. ఈనేపథ్యంలో ఆయనకు ఆ పార్టీ కార్యకర్తల నుండి చాలా బెదిరింపులు వచ్చినా భయప డకుండా నిలబడ్డారు. ఉద్యోగ బాధ్యతల్లో అనేక ఆటుపోట్లను తట్టుకుని పనిచేశారు. అలాగే కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకి ప్రభునగర్ పార్కు స్థలాన్ని కాపాడటంలో ఆయన కీలకపాత్ర వహించారు. బిఎస్ఎన్ఎల్‌లో డిజిఎం (అకౌంట్స్)గా ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం పర్యావరణవేత్తగా, పక్షుల సంరక్షకునిగా కొత్త జీవితాన్ని ప్రారంభిం చారు. ఈక్రమంలో పర్యావరణానికి, పులికాట్ సరస్సు, పక్షుల అభయారణ్యానికి, శ్రీ హరికోట అంతరిక్ష ప్రయోగశాల రక్షణకు హాని తలపెట్టేవిధంగా నిర్మించేందుకు చూసిన దుగ్గరాజపట్నం ఓడరేవుకి వ్యతిరే కంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి)లో కేసు వేసి గెలిచారు. తన పోరాటపటిమను కనపరుస్తూ నెల్లూరు జిల్లాకు చెందిన ఎంఎల్‌ఎ, ఎంపిలు, స్థానిక నేతలకు ఎదురొడ్డి నిలబడి రామాయపట్నంలో ఓడరేవు నిర్మించే విధంగా పోరాడారు. తన ఆశయానికి అనుగు ణంగానే పిల్లలను, భార్యను తీర్చిదిద్దుకున్నారు. ఒక పోరాట యోధుడుగా ఉన్న ఆయన ఫిబ్రవరి 25న తుదిశ్వాస విడిచారు.

**నేడు సంస్మరణ సభ**

పెనమలూరు మండలం పోరంకి గ్రామ ప్రభునగర్‌లోని స్వగృహం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు అల్లంశెట్టి సత్యనారాయణ సంస్మరణ సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు తదితరులు పాల్గొంటారు.

**- ఎ.వెంకటేశ్వరరావు,**
**సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు.**

## రోగికి ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-గన్నవరం :** ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి గ్రామానికి చెందిన పామర్తి శివనాగేశ్వరరావు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ విజయవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం వలన గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, యువజన నాయకుడు మాదు వేణు ఆధ్వర్యంలో స్నేహితులు, సన్నిహితులు మరియు గ్రామ యువకులు వివిధ మార్గాల ద్వారా విరాళాలు సేకరిస్తూ వైద్యానికి కావలసిన నిధులను సమీకరించే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఒక వాట్సప్ గ్రూప్ ద్వారా శివనాగేశ్వరరావు పరిస్థితి తెలుసుకున్న గన్నవరం ఎమ్మెల్యే డా.వల్లభనేని వంశీ వెంటనే స్పందించి తన వంతు సహాయంగా రూ.50,000 నగ దును తన కార్యాలయ సిబ్బంది ద్వారా వైద్యసహాయంగా అందించారు.

## నిరుపేదలకు అన్నదానం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక లయన్స్ సేవా భవనంలో వల్లభనేని సూర్యకుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది నిరుపేదలకు మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలను నిరోధించండి : టిడిపి




**ప్రజాశక్తి- మచిలీపట్నంరూరల్ :** మచిలీపట్నం నియోజకవర్గంలో సిఆర్‌జెడ్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములలో అధికార పార్టీకి చెందిన నేతలు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ మట్టిని తరలిస్తుంటే సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారు ణమని తెలుగుదేశం పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ బందం మంగినపూడి, తపసుపుడి, గిరిపురం బీచ్ పరిధిలో ఉన్న సి ఆర్ జెడ్ ఏరియాను సందర్శించారు. స్థానికంగా పెద్ద ఎత్తున అక్రమ మట్టితవ్వకాలను పరిశీలించి మట్టి తవ్వకాల మిషన్ లారీలను చూపిస్తూ ఇంత దారుణంగా పట్టపగలు పెద్దపెద్ద యంత్రాలను పెట్టి అక్రమంగా మట్టిని తరలిస్తుంటే కనీసం దీని గురించి పట్టించుకునే అధికారే లేడా అనే విస్మయం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఎకరాకు పాతిక లక్షల రూపాయల ప్రభుత్వం చెల్లించి పోర్టు కొరకు భూములను సేకరిస్తే ఈ ప్రభుత్వం పోర్టు నిర్మాణం పేరుతో మీనమేషాలు లెక్క పెడుతూ రైతులు ఇచ్చిన భూములలో మూడు అడుగుల నుంచి నాలుగు అడుగుల వరకు గోతులు తీస్తూ మట్టిని అక్రమంగా తరలిస్తున్నోందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు గొర్రెపాటి గోపీచంద్, కాగిత వెంకటేశ్వరరావు ,గోపు సత్యనారాయణ, కుంచే దుర్గాప్రసాద్, లంకే శేషగిరి ,మెండు భానుమూర్తి, శ్రీపతి నాంచారయ్య, సత్యనారాయణ, కాటం మధు, గొల్లేరు పోతురాజు, చేబోయిన సత్యనారాయణ, కొక్కిలిగడ్డ నరసింహ తన పార్టీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో బాలకృష్ణకు స్వాగతం

**ప్రజాశక్తి-గన్నవరం :** విజయవాడలో జరిగే ఓ ప్రైవేట్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు హీరో నందమూరి బాలకృష్ణ, హీరోయిన్ ప్రజ్ఞా జైస్వాల్ ప్రత్యేక విమానంలో బుధవారం గన్నవరం విమానాశ్రయానికి వచ్చారు. అభిమానులు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలికి సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. వేగా షాపు నిర్వాహకులు ఆయనకు పుష్ప బుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం కారులో విజయవాడ వెళ్లారు.

## పండ్లు పంపిణీ

**ప్రజాశక్తి-గన్నవరం :** ఏపీ దివ్యాంగుల సాదికారిత అబివృద్ది సంక్షేమ సోసైటీ గన్నవరం వారి అధ్వర్యంలో గన్నవరం పరిసర ప్రాంత వికలాంగులు, మహిళలకు సోసైటీ అధ్యక్షులు బుదాటి శ్రీనివాస్ పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి పి భాస్కర రావు సభ్యులు కరుణకర రావు, కె రాజశేఖర్ , వీరభద్ర, రంగారావు, రవి, మణిక్య, వినీల, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## రామలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి విరాళం




**ప్రజాశక్తి - మొవ్వ :** నాట్యాచార్యుల ఇలవేలుపైన శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పలు ప్రాంతాలలో కూచిపూడి నాట్య బావుటాలను ఎగురవేస్తున్న కళాకారుల ద్వారా సేకరించిన నిధులు 3,58,997ల చెక్కును 'సేవ్ కూచిపూడి 'డైరెక్టర్ పెదప్రోలు భావన దేవాలయ పాలకమండలి సభ్యులకు అందజేశారు. కూచిపూడి గ్రామంలో జరుగుతున్న నాట్య ఉత్సవాల సందర్భంగా విచ్చేసిన ఆమె కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కూచిపూడి నాట్యాచార్యిణి మంజు భార్గవి చేతుల మీదుగా ఈ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అబివృవద్ధి కమిటీ సభ్యులు,పలువురు నాట్యాచార్యులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) :** అయ్యప్పస్వామి జయంతి వేడుకలు బాపులపాడు మండలం కోడూరుపాడులో బుధవారం అంగరంగ వైభవంగా, ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని కోదండరామస్వామి దేవస్థానం ప్రాంగణంలో వైస్ ఎంపీపీ చందు శ్రీనివాసరావు, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కేరళ సంప్రదాయం ప్రకారం శబరిమల దేవస్థానంలో జరిగే విధంగా గురుస్వామి తోట శివశంకర్రావు నేతత్వంలో విశేష పూజా కార్య క్రమాలు నిర్వహించారు. వైస్ ఎంపీపీ చందు రమాదేవి, శ్రీనివాసరావు దంపతులు, గణపతి హెూమం, పూర్ణాహుతి, అష్టదవ్యాభిషేకం కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు .



విజేతలను అభినందిస్తున్న స్టేడియం కమిటి సభ్యులు

## ఆల్ ఇండియా కరాటే విజేతలుగా స్టేడియం కీడ్రాకారులు

**ప్రజాశక్తి-గుడివాడ :** ఇటీవల కృష్ణా జిల్లా వేమవరంలో జరిగిన అల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటిలలో స్టేడియం 13 మంది క్రీడాకారులు పాల్గొని 9 మంది వివిధ కేటగిరీలలో 10 మెడల్స్ సాధించడం అభినందనీయమని ఎన్‌టిఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో క్రీడాకారలు కె.సేహ్నా, పిజశ్విక, ఎల్.లక్ష్మీధనుశ్రీ, ఎం.మణిభాస్కర్, ఆర్.జె జోసఫ్‌కృష్ణ, వి.ప్రభాకర్, వి.రాధేష్‌సాయి, ఎ.మోహన్, సి.ఆశిష్‌లను అభినం దించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు స్టేడియం క్రీడాకారులు**

ఇటివల ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో కె.జోత్న. జి.గోపిక, వి.స్ఫూర్తి, జి.సుభాషిణిలో బంగారుపతాకాలు సాధించి రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక అవడం అభినందయమని ఎన్‌టిఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్‌కోచ్‌లు మారెళ్ళ వెంకటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు స్టేడియం మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న దృశ్యం

## వెన్ననపూడిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాశక్తి - గుడివాడ /నందివాడ :** నందివాడ మండలం వెన్ననపూడి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టీడీపీ సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము బుధవారం ప్రారం భించారు. ఈ సంద ర్భంగా వెనిగండ్ల రాము గ్రామంలోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామస్తుల తాగునీటి అవసరాల కోసం వెనిగండ్ల ఫౌండేషన్ ద్వారా 12 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయించిన బోర్, వాటర్ ప్లాంట్ ను వెనిగండ్ల రాము ప్రారంభించారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, రాముకు ధన్యవాదములు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వర రావు, టి. ఎన్.ఎస్ఎఫ్ నాయకులు సత్యసాయి, వెన్ననపూడి గ్రామ సర్పంచ్ అరవ మోహన్ శశి ప్రవీణ్ కుమార్, తుమ్మలపల్లి సర్పంచ్ రాధా కష్ణ, శంకరంపాడు సర్పంచ్ సుబ్బారావు ,రామాపురం మాజీ సర్పంచ్ యేసు పాదం, టిడిపి నాయకులు సూరపనేని సురేష్, సూరపనేని వేంకటేశ్వరవు, పొట్లూరి వెంకట సత్యనారాయణ స్వామి, జొన్నపాడు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో 'హోలీ'సందడి

**ప్రజాశక్తి - మొవ్వ :** మొవ్వ మండలంలోని పలు గ్రామాలలో బుధవారం హెూలీ పండగను చిన్నారులు ఆనందో త్సాహాల మధ్య కేరింతలతో జరుపు కున్నారు.రంగు కలపిన నీళ్లు, వివిధ రకాల రంగులను, గులాములను ఒకరి మీద ఒకరు జల్లుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ పండుగ సందర్భంగా పాఠశాలలకు సెలవు ఇవ్వటంతో వారికి మరింత ఆటవిడుపు లభించింది. ఈ వేడుకలతో గ్రామాలలోని రహదారులు రంగుల మాయంగా మారాయి.

## నేత్రపర్వంగా తిరుపతమ్మ రథోత్సవం

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్ళ ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన బుధవారం రాత్రి అమ్మవారి రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. ముందుగా ఆలయంలోని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఉత్సవ మూర్తులను బయటకు తీసుకు వచ్చి వివిధ రకాల గజ పూలమాలలతో, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించిన రథం పైకి ఎక్కించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి లీలా కుమార్, చైర్మన్ చెన్న కేశవరావు రథోత్సవాన్ని ప్రారంభించారు. అంతకుముందు తిరుపతమ్మ చిన్నతిరునాళ్లపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విజయవాడ సిపి క్రాంతి రానా టాటా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా 9వ తేదీ గురువారం జరిగే అమ్మవారి పుట్టింటి పసుపు కుంకుమ మహోత్సవం సమర్పణ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, అనిగండలపాడు గ్రామ ఇరు పార్టీల నాయకులు పోలీస్ వారికి సహకరించాలని కోరారు. అంతకుముందు డీసీపీ మేరీ ప్రశాంతి, ఏసిపి నాగేశ్వర్‌రెడ్డి, సీఐ నాగమురళి, ఎస్ఐ హరి అనిగండలపాడు గ్రామాన్ని సందర్శించి పోలీస్ సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు సలహాలు అందించారు.



## మహిళల ద్వారానే అభివృద్ధి సాధ్యం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** మహిళలు తలచుకుంటే ఏరంగంలో అయినా రాణిస్తారని, మహిళల ద్వారానే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నాగరాణి అన్నారు. నగరంలోని ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా నాగరాణి పలువురు మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాలలో ఉత్తమ స్థాయిలో మహిళలు ఉంటున్నారని, మహిళల వల్లనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రయివేట్ లిమిటెడ్ సిఇవో దాసరి రామకృష్ణ మాట్లాడుతూ తమ సంస్థలో 48 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.




## 12 మంది గంజాయి విక్రేతల అరెస్టు

**ప్రజాశక్తి-భవానీపురం, జగ్గయ్యపేట :** ఈ నెల 7వ తేదీ రాత్రి 7 గంటలకు భవానీపురం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ రామారావు తన సిబ్బందితో భవానీపురం హరిజనవాడ కూలింగ్ కెనాల్ పంప్ హౌస్ ప్రక్క, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వద్ద ఇసుక తిన్నెల వద్ద గంజాయి అమ్ముతున్నారని సమాచారంపై షేక్ నజీర్, వద్దాడ శ్రీనివాస కుమార్, షేక్ ముబీన్, షేక్ జమీర్, షేక్ సుభాని, సయ్యద్ అల్తాఫ్ బాజీ, బాల సంజయ్ రాజు, బాడిస శశాంక్‌లను అదుపులోకి తీసుకోని వారివద్ద నుండి 10.250 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరు పరచగా, వారికి 15 రోజుల పాటు రిమాండ్ విధించారు. ఎస్.ఐ లాలం ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. అలాగే జగ్గయ్యపేటలో గంజాయి అమ్ముతున్న, తాగుతున్న వ్యక్తులపై స్పెషల్ టీం ఏర్పాటు చేయగా జగ్గయ్యపేట ఎస్సై బీవీ రామారావుకు రాబడిన సమాచారం మేరకు పట్టణంలోని బుద్ధుని విగ్రహం వద్ద 800 గ్రాముల గంజాయిని పొట్లాలుగా కట్టుకొని విక్రయిస్తుండగా పట్టుకున్నారు. జగ్గయ్యపేట సిఐ నాగ మురళి పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కేసులో నిందితులు జగ్గయ్యపేటకు చెందిన కొడాలి రాజశేఖర్, కాకాని సాయి గోపాల్ రెడ్డి, తుమ్మ లోకేష్‌లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎస్సై బి.వి.రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిహెచ్‌సి సందర్శన

**ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు:** పని తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుహాసిని సిబ్బందిని హెచ్చరించారు. అమ్మవారి ఉత్సవాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందిపై వచ్చిన ఫిర్యాదులు మేరకు బుధవారం ఆమె ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సిబ్బంది పని తీరు పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. సకాలంలో ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య సేవలు అందించాలన్నారు. మరొకసారి ఫిర్యాదులు వేస్తే సహించేది లేదన్నారు.

# సమానత్వం కోసం ఉద్యమిద్దాం

### మహిళా దినోత్సవ సదస్సుల్లో వక్తలు


తిరువూరులో...

**ప్రజాశక్తి-విజయవాడ:** మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఐద్వా, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు, పలుచోట్ల సదస్సులు నిర్వహించారు. సమానత్వం కోసం ఉద్యమించాలని నాయకులు పిలుపునిచ్చారు. షాప్ ఎంప్లాయిస్ యూనియన్, హకర్స్ అండ్ తోపుడు బండ్ల యూనియన్ ఆధ్వర్యంలో శ్రామిక మహిళా సమస్యలపై స్థానిక శ్రీశ్రీ భవన్‌లో సదస్సు జరిగింది. షాపు ఎంప్లాయీస్ యూనియన్ నగర అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు (కొండ) అధ్యక్షత వహించగా ఎన్టీఆర్ జిల్లా ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.సరోజ మాట్లాడుతూ సమానత్వం, హక్కులు, పని దినాలు, వేతనాల కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై కలిసి కట్టుగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి ఝాన్సీ రాణి, ఎస్కే షకీలా, వై.సుబ్బారావు, బి.వెంకటేశ్వరావు, సిహెచ్ మురళి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముగ్గులు పోటీల్లోని విజేతలకు బహుమతులను అందజేశారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొని, హక్కుల సాధన కోసం మహిళలు సంఘటితంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. స్థానిక దీక్ష కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జాహిదా అధ్యక్షతన జరిగిన సదస్సులో కళ్యాణ్ మాట్లాడుతూ మహిళలపై దాడులు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, నందిగామ డివిజన్ కార్యదర్శి జి.గోపినాయక్, కంచికచర్ల మండల కార్యదర్శి బాష, హుస్సేన్, రాము, మాధవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్:** 61వ డివిజన్ ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, సెంట్రల్ కార్యదర్శి జి.ఝాన్సీ, సహాయ కార్యదర్శి జి.సుజాత మాట్లాడుతూ పోరాడితేనే ఎనిమిది గంటల పని విధానం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులైన సిహెచ్.అరుణ, శివపార్వతి, డి.నాగమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** యూటీఎఫ్ ఆధ్వర్యంలో తిరువూరు సత్య బిఇడి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జాతీయ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన ముష్టికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ బి.లక్ష్మి, మల్లెల సచివాలయ మహిళా పోలీస్ ఎం.విజయలక్ష్మిలను యూటీఎఫ్ నేతలు మచ్చా శ్రీనివాసరావు, డి.అపర్ణ, ఇ.వి.భరత కుమారి, డి.ఉషారాణి, ఎన్.వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకురాలు ఎస్.కుమారి సన్మానించారు. శ్రీవాహినిలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ నీలపు రామలక్ష్మి పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల తహశీల్దార్ జి.బాలకష్ణారెడ్డి, కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరావు, ప్రిన్సిపాల్ రంగా నాగేంద్రబాబు, ముష్టికుంట్ల ప్రధానోపాధ్యాయులు ఈలప్రోలు కేశవరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వన్‌టౌన్:** పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ కార్పొరేటర్ బి.సత్యబాబు ఆధ్వర్యంలో మహిళలతో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత రూపుమాపాలన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్కేజీ నుండి పీహెచ్డీ వరకు ఉచిత విద్య అందించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మహిళలను అణిచివేసే మతోన్మాద, మనుధర్మ విధానాన్ని తిప్పి కొట్టాలన్నారు. మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా డివిజన్ కార్యదర్శి వి.స్వప్న, ఇన్స్పెక్టర్ రవిశంకర్, సిఐటియు నాయకులు కె.సూరిబాబు, బి.సూర్యనారాయణ. యూనియన్ నాయకులు దుర్గ, ముత్యాలు పాల్గొన్నారు. ఎపి మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ విజయవాడ నగర శాఖ ఆధ్వర్యంలో కొత్తపేటలోని షేక్ రాజా ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు బన్ రొట్టెలు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణిశ్రీ, అసోసియేషన్ నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.అనిల్ కుమార్, గుర్రం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** కొండపల్లి ఖిల్లా రోడ్డులోని ఐద్వా కార్యాలయంలో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, రామసీత, కె.బేబీసరోజిని, ఎల్.పార్వతి తదితరులు పాల్గొన్నారు. జెవివి ఆధ్వర్యంలో కేతనకొండ జానెట్ విద్యాసంస్థల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి పాలడుగు జ్యోత్స్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ మహబాషా, డాక్టర్ ఎన్ షాలినీ, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు, ప్రిన్సిపల్స్ సౌజన్య, పుల్లయ్య, కె ప్రకాష్, సర్దార్ సాహెబ్ నాగరాజు, చేతన్, మురళీ, అడ్వకేట్ నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో యుటిఎఫ్ కార్యాలయంలో సదస్సు జరిగింది. మెదరమెట్ల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సులో సిఐటియు ఎన్టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ, నల్లాని నాగమణి, పుట్ట మాణిక్యం, తాటి తులశమ్మ, కుంచెం లక్ష్మీనారాయణ, సీఐటీయూ మండల కార్యదర్శి కె.గోపాల్, ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపినాయక్, యుటిఎఫ్ నాయకులు హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ :** ప్రభుత్వాల విధానాల వల్ల మహిళలు నేటికీ అణిచివేతకు, హింసకు గురవుతూనే ఉన్నారని ఐద్వా ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కె.శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం నగరంలోని కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద సిఐటియు, ఐద్వా ఆధ్వర్యాన సదస్సు నిర్వహించారు. వి.బి.రాజు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో శ్రీదేవి మాట్లాడుతూ నేటి ప్రభుత్వాలు మహిళా దినోత్సవాన్ని కూడా ఓ ఈవెంట్‌గా మార్చివేసి వారు ఎదుర్కొంటున్న అసలు సమస్యలను పక్కదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. మహిళల హక్కులు, చట్టాల అమలులో పాలకులు విఫలమవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు పెంచడం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను, నీలి చిత్రాలు, అశ్లీల వెబ్‌సైట్లను అరికట్టలేకపోవడంతో మహిళలపై లైంగిక దాడులు, హింస, హత్యలు, హత్యాచారాలు వంటి అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



ఇబ్రహీంపట్నంలో...



కంచికచర్లలో...


విజయవాడ కొత్త ప్రభుత్వాసుపత్రి వద్ద...

## ఆలయ కమిటీల్లో డప్పు కళాకారులను సభ్యులుగా చేర్చాలి

### కలెక్టర్‌కు కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి నటరాజు వినతి

**ప్రజాశక్తి-విజయవాడ:** డప్పు కళాకారులను స్థానిక దేవాలయాల కమిటీల్లో సభ్యులుగా చేర్చాలని, ఉత్సవాల్లో వారిని బాగస్వాములను చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావుకు విజ్ఞప్తి చేశారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో విజయవాడ కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు జిల్లాలోని డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నటరాజు మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాలకు వెళ్లి వచ్చే నిమిత్తం సొంత వాహనం కొనుగోలు చేసుకునేందుకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులకు ఇంటి స్థలం ఇవ్వాలని, నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని, ప్రమాద బీమా వయోపరిమితి 50 ఏళ్ల నుండి 60 ఏళ్లకు పెంచి మృతిచెందిన డబ్బు కళాకారులకు రూ.5 లక్షల బీమా చెల్లించాలని కోరారు. ఏడాదికొకసారి డప్పు కళాకారుల పెన్షన్‌ను పెంచాలని, కళాకారులను వివక్షతో చూసేవారిపై అట్రాసిటీ యాక్టు కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, కళాకారులకు నాణ్యతతో కూడిన డప్పులు, గజ్జెలు, డ్రస్సులు ఇవ్వాలని సూచించారు. ఎపిడికెఎస్ జిల్లా కార్యదర్శి ఎం.కుటుంబరావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలతో సంబంధంలేకుండా కళాకారులందరికీ సచివాలయంలో పింఛను ఫారాలు ఆన్‌లైన్ చేయాలని, కులంతో సంబంధం లేకుండా అర్హులందరికీ గుర్తింపు కార్డులివ్వాలని కోరారు. కలెక్టర్ డిల్లీరావు స్పందిస్తూ తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని, మిగిలిన సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళతానని చెప్పారు.


గుర్తింపు కార్డులు అందజేస్తున్న కలెక్టర్ డిల్లీరావు

## కన్నుల పండువగా వేణుగోపాలుని కల్యాణం

**ప్రజాశక్తి-గంపలగూడెం:** కన్నుల పండుగగా వేణుగోపాలుని కల్యాణం జరిగింది. ఈ నెల 5వ తేదీ నుండి పదో తేదీ వరకు జరుగుతున్న నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి పది నుండి 12 గంటల వరకు స్వామివారి కల్యాణం వైభవంగా జరిగింది. పురోహితులు పరేశారం పట్టాభిరామయ్య, తిరునగరి గోపాలచార్యుల బృందం కల్యాణాన్ని నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ, కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ పర్యవేక్షించారు.



# 'మహిళలకు రక్షణ కల్పనలో ప్రభుత్వాలు విఫలం'

**ప్రజాశక్తి-యంత్రాంగం**

**మహిళలకు రక్షణ కల్పించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఐద్వా, సిఐటియు, ఐసిఇయు, యుటిఎఫ్ నాయకులు విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆయా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వివిధ రంగాల్లోని మహిళలను ఘనంగా సత్కరించారు. కలెక్టరేట్ (కృష్ణా) :** శ్రామిక మహిళలకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని శ్రామిక మహిళ సమన్వయ కమిటీ కృష్ణాజిల్లా కన్వీనర్



ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో



మచిలీపట్నంలో

పి.ధనశ్రీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కోనేరు సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. శ్రామిక మహిళ మచిలీపట్నం నాయకురాలు ఏ.రమాదేవి,కే.లక్ష్మి, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ విజయలక్ష్మి,కే సుజాత, పి.లక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్.నాంచారమ్మ,సౌజన్య ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు వి.కిరణ్మయి, కాశమ్మ, యుటిఎఫ్ కృష్ణాజిల్లా నాయకురాలు జె.ఝాన్సీ పాల్గొన్నారు. ఐసిఇయు మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎల్ ఐ సి మచిలీపట్నం డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ మధుసూదన్, ఎస్ టి సి ప్రిన్సిపాల్ సి వి లక్ష్మీ , సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విష్ణులు పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసి మహిళా ఉద్యోగుల సమన్వయ కమిటీ కో కన్వీనర్ రమణ కుమారి, ఐద్వా నాయకురాలు ఏ. రమాదేవి, ఎ ఓ ఐ నాయకురాలు ఉదయలక్ష్మి, యుటిఎఫ్ నాయకురాలు ఝాన్సీ, సిఐటియు నాయకురాలు



శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో



బంటుమిల్లిలో

పి.ధనశ్రీ మాట్లాడారు. అత్యధిక పాలసీలు చేసిన మహిళా ఏజెంట్లను సన్మానించారు. స్థానిక ప్రభుత్వ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు, ఇతర మహిళా నాయకులతో పాటు ఐ సి ఇ యు మచిలీపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జె.సుధాకర్, జి.కిషోర్ కుమార్,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** సమానత్వం, గౌరవం, భద్రత కోసం మహిళలు మరింతగా పోరాడాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.స్వరూప రాణి పిలుపునిచ్చారు. స్థానిక నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మహిళా దినోత్సవ సభలో ఆమె



ఉయ్యూరులో


మాట్లాడారు. నేడు సమాజంలో విస్తరిస్తున్న టీవీ సీరియళ్లు, సోషల్ మీడియాలో మహిళల పట్ల వివక్ష, లోప భూయిష్టమైన ప్రసారాలు చేస్తున్నాయని డాక్టర్ పి.అరుణకుమారి ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను సత్కరించారు. వైద్య రంగం నుండి డాక్టర్ పిన్నమనేని కస్తూరి, విద్యారంగం నుండి మాధురి, టైలరింగ్ విభాగం నుండి ప్రవల్లిక, వ్యవసాయ కార్మికురాలుగా టి.లక్ష్మి, పారిశుద్ధ్య కార్మికురాలు కోటమ్మ, అంగన్వాడీ నుంచి నాంచారమ్మ సత్కారం అందుకున్న వారిలో ఉన్నారు. ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి బి కీర్తి అధ్యక్షత వహించారు. పలువురు మహిళలు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సభకు ఐద్వా పట్టణ అధ్యక్షులు జి ఎన్ ఎస్ కుమారి అధ్యక్షత వహించారు. యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.ప్రభాకర్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ సి పి రెడ్డి మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా సెక్రెటరీ వి వరలక్ష్మి, సిఐటియు మండల అధ్యక్షులు ఆదిలక్ష్మి, యుటిఎఫ్ జిల్లా నాయకులు సీతారాం, మహిళా సంఘం సెక్రెటరీ పి.రజిని, పద్మ కుమారి, పి.వీరమ్మ, వెంకటేశ్వరమ్మ, ఆదిలక్ష్మి, వెన్నెల, శ్యామలాంబ, ఎండి షౌకాతున్నీసా, దీవెన, వరలక్ష్మి పాల్గొన్నారు. **బంటుమిల్లి :** సిఐటియు, ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక గుండా బత్తుల ఆంజనేయులు భవనంలో ఐద్వా మండల కార్యదర్శి మాజేటి పద్మ అధ్యక్షతన సభ జరిగింది. మాధవి, సిఐటియు జిల్లా కార్యదర్శి ధనశ్రీ మాట్లాడారు. ముల్లపర్రు గ్రామ సర్పంచ్ బొద్దు మాంగమ్మ, సిఐటియు నాయకులు జయంతి కుమారి, ఐద్వా నాయకులు పొదిలి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

### వల్లభనేని వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారంలో కె.పి.సారధి

**ప్రజాశక్తి-ఉయ్యూరు**

రైతుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ఉయ్యూరు ఏఎంసి చైర్మన్‌గా వల్లభనేని వెంకటేశ్వరరావు(డాన్) బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కొలుసు పార్థసారథి ఏఎంసీ చైర్మన్, పాలకమండలి సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వైస్ చైర్మన్‌గా దాసే రవి నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేయుస్తున్న కెపి సారథి

## 'చలో ఢిల్లీ' కరపత్రాలు పంపిణీ

**ప్రజాశక్తి-ఘంటసాల**

ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీజేపీని గద్దెదించాలని కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు కోరారు. అన్నారు. సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏప్రియల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే కార్మిక - కర్షక పోరాట ప్రదర్శనలో పాల్గొనాలని కోరుతూ మంగళవారం మండల



వీరవల్లిలో మాట్లాడుతున్న వై.నరసింహారావు

పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో పలువురికి కరపత్రాలను అందజేసి నేతలు ప్రచారం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.కరీముల్లా, మురాల వెంకట సాంబశివరావు, మురాల శివ సంతోష్, అడపా లక్ష్మీపతి పాల్గొన్నారు. ఉయ్యూరు: ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించే చలో ఢిల్లీ కరపత్రాలు పంపిణీ ఉయ్యూరులో పంపిణీ చేశారు. భవన నిర్మాణ కార్మికులు, స్లాబ్ ముఠా కార్మికులు, హమాలీ కార్మికులు అడ్డాల వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపి కౌలు రైతులసంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కోసూరు శివనాగేంద్రం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రఘు మాట్లాడారు. సిఐటియు నాయకులు గంగాధర్, బి.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ :** దేశంలో బిజెపి ఓడిపోతేనే దేశ ఆర్థిక వ్యవస్థకు మనుగడ ఉంటుందని సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి వై నరసింహారావు అన్నారు. ఏప్రిల్ 5 ఛలో ఢిల్లీ కార్యక్రమం గురించి బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం , బేతా శ్రీనివాసరావు, అబ్దుల్ ఖాదీ, రాధిక, రజని, రాజనాల సురేష్, రవీంద్ర, కొండలు తదితరులు హాజరయ్యారు.



ఉయ్యూరులో మాట్లాడుతున్న రఘు

## 14న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ

**మచిలీపట్నం రూరల్ :** ఈ నెల 14 న మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ సభ ను విజయవంతం చేయాలని ఆపార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. స్థానిక వలందపాలెం జి. కన్వెన్షన్ హాలులో మచిలీపట్నం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన అధినేత పవన్ ఆదేశించడంతో సభాస్థలి వద్ద పనులను పరిశీలించానన్నారు. 34 ఎకరాల స్థలంలో సభ, 60 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లాలో మృతి చెందిన కౌలురైతుల కుటుంబాలకు 51 మందికి రూ.లక్ష చొప్పున చెక్కులు అందిస్తారని తెలిపారు.

## జడ్‌పి ఛైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

**పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యురాలు యేసును వెంకటరమణ కుమారి, యేసును మస్తానరావుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాతూరు



చంద్రపాల్, గుర్విందపల్లి వంశీ, మన్నే కిషోర్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, శివరామకృష్ణ, పెనుమత్స రమేష్, వీరంకి చిరంజీవి, శౌరి వెంకటేశ్వరరావు, శ్రీరంగపురం గ్రామ సర్పంచ్ దిమ్మెట పద్మావతి, మంటాడ ఎంపీటీసీ మేరుగు శ్రీలక్ష్మి, చినబాబు, బాలయ్య, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కూచిపూడి నాట్యోత్సవాలు

**ప్రజాశక్తి -మొవ్వ**

శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత స్వామి వార్ల దేవాలయం వద్ద వారం రోజులుగా సాగుతున్న నాట్యోత్సవాలు బుధవారంతో ముగిశాయి. నిష్ణాతులైన కళాకారులు కూచిపూడి, కథక్ నాట్యాంశాలను ప్రదర్శించి కళలకు ప్రాంతీయ బేధం లేదని చాటి చెప్పారు. పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం కుమార్తె బాలా త్రిపుర సుందరి(హైదరాబాద్) శిష్యులు విజిన, సౌమ్య, సంయుక్త,వైష్ణవిలు మాతే మలయ,



తిల్లానా లను లయబద్ధంగా ప్రదర్శించారు. శ్రీ రుద్ర కళాక్షేత్రం (గుంటూరు) డైరెక్టర్ మాచిరాజు రాజేష్ శిష్య బృందం జాహ్నవి, జస్విని, శ్యామ్, యామిని, నాగ పద్మనాయన, పావన, దీప్తి, మోక్ష, చరణ్, దుర్గా కుమారి లోహిత, ఝాన్సీ కిరణ్మయి, రాజేషులు గణేష్ గౌతం ప్రహ్లాద పట్టాభిషేకం, జయము జయము లలిత కళ వాణికి,, అంశాలను ప్రదర్శించారు. నెల్లూరుకు చెందిన త్రిపుర శ్రీకృష్ణనిపై కథక్ నృత్యం, అన్నమాచార్య కీర్తన చక్కని తల్లికి చాంద్ ఛళా అంటూ కూచిపూడి నృత్యాంశాలను ప్రదర్శించి పలువురి అభినందనలు పొందారు. డి.జాహ్నవి (నందిగామ) నారాయణీయం అంశాన్ని, శ్రీరంగకూచిపూడి ఆర్ట్ అకాడమీ (కావలి), జె .బి. ఎన్. జాహ్నవి బృందం అన్నమాచార్య కీర్తన, గణేష్ పంచరత్న కీర్తనలను ప్రదర్శించారు. రాధిక (హైదరాబాద్) శిష్యురాండ్రు వర్షిక, వన్యశ్రీ, రాధిక, స్నేహ, దీక్షిత, శిరీష, నవిజ, శ్రవణ శ్రీ, హనిష్కజోషిని, సాయి సంహిత, సాత్విక, తనుశ్రీ, అన్విత‌లు గణేష్ కౌతం, రామాయణ శబ్దం, బో శంభో శివ శంభో అంశాలను నర్తించారు. కూచిపూడి ఎస్ ఐ డి.సందీప్ జ్యోతి ప్రజ్వలన చేసి చివరి రోజు ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాట్యాచార్యులు ఇలవేల్పు శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనను ఆలయ కమిటీ,బాలా త్రిపుర సుందరి గ్రంథాలయ పాలకులు వై.వి ఫణికుమార్, పలువురు కళాకారులు సత్కరించారు ఆలయ అర్చకులు పెనుమూడి బాబూరావు తదితరులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు.ఉత్సవాల ముగింపు సందర్భంగా పరంపరగా ఉత్సవాలు నిర్వహించిన పసుమర్తి కేశవ ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కళాకారులను నిర్వాహకులైన కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత ,కళా రత్న,డాక్టర్ వేదాంతం రాధేశ్యాం అభినందించి నాట్యాచార్యులు, దేవస్థాన పాలకమండలి సభ్యుల చేతులమీదుగా అంగ వస్త్రాలు, జ్ఞాపికలు, ప్రశంశాపత్రాలు అందజేశారు.

## కరాటేలో అన్నపూర్ణశ్రీకి తృతీయస్థానం

**ప్రజాశక్తి-బంటుమిల్లి**

ఇటీవల ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన ఎపి ఇంటర్ స్టేట్ కరాటే ఇన్విటేషనల్ ఛాంపియన్ షిప్ 2022-2023 పోటీల్లో కృష్ణాజిల్లా బంటుమిల్లి మండలం కొమ్మారెడ్డి పాఠశాలకు చెందిన విద్యార్థిని అర్ల పూర్ణ శ్రీ తృతీయ స్థానం సాధించింది. సిద్ధార్థ అకాడమీ, స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రకాశం



డిస్ట్రిక్ట్, ఆంధ్ర ప్రదేశ్ కరాటే అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. పతకం సాధించడానికి కారణమైన కరాటే మాస్టర్ డాక్టర్ సుజ్ఞానం వెంకటేశ్వర్రావును పలువురు అభినందించారు. అర్లపూర్ణశ్రీని కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, రాటే మాస్టర్ డాక్టర్ సుజ్ఞానం వెంకటేశ్వరరావు అభినందించారు.

# రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించిన కమిషనర్

**ప్రజాశక్తి - విజయవాడ :** నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం క్షేత్ర స్థాయి పర్యటించారు. నిర్మాణంలో ఉన్న మధురానగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని పరిశీలించారు. బిఆర్‌టిఎస్ రోడ్డు నుండి మధురానగర్ రైల్వే గేటు వైపు నిర్మాణంలో ఉన్న ఆర్‌యుబికి ఇరువైపులా ఏర్పటు చేసిన బిటి సర్ఫేస్ సర్వీస్ రోడ్‌ను పరిశీలించారు. రైల్వే గేటు నుండి వచ్చే వాహనాలు మరింత సులువుగా ప్రయాణిండానికి వీలుగా రైల్వే గేటు వద్ద గల రైల్వే క్యాబిన్‌లను పక్కకు జరపడానికి రైల్వే శాఖ వారిని సంప్రదించాలని అధికారులకు ఆదేశించారు.



**మహారాజశ్రీ ఫ్యామిలీ కోర్డు జడ్జి మరియు 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు వారి కోర్టులో**
**<u>ఎఫ్.సి.ఒ.పి. నెం. 65/2022</u>**

మధ్య:
గడ్డమణుగు మహేశ్వరీ దేవి
ఎలియాస్ వెంకట మహేశ్వరీ దేవి **-పిటీషనర్**
మరియు
గడ్డమణుగు షణ్ముఖ శివసాయి సూర్యనారాయణ
ఎలియాస్ సూర్య **-రెస్పాండెంట్**

***<u>To (Respondent):</u>***
గడ్డమణుగు షణ్ముఖ శివసాయి సూర్యనారాయణ ఎలియాస్ సూర్య, తండ్రి: సీతారామాంజనేయ ప్రసాద్, ఫ్లాట్ నెం. 202, శ్రీమిత్ర ఎన్‌క్లేవ్, కాకాణి వెంకటరత్నం వీధి, నక్కలరోడ్డు, సూర్యాపేట, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా.

పై పిటీషన్‌లో పిటీషనరు దాఖలు చేసిన డైవర్స్ పిటీషన్‌లో రెస్పాండెంట్‌కు నోటీసు నిమిత్తం **ది. 11-04-2023వ తేదీకి వాయిదా వేసినారు.** సదరు పిటీషను విషయమై రెస్పాండెంట్‌కు ఏమయినా ఆక్షేపణలు ఉన్నయెడల వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

**ఆచంట వెంకటేశ్వరరావు**
స్థలం: ఏలూరు అడ్వకేట్, ఏలూరు
తేది:07-03-2033 సెల్: 9440186699

**మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**E.P.No. 13/2019 in O.S.No.52/2013**

బిట్వీన్:-
రేమడి వెంకటేశ్వరరావు
...డిక్రిహోల్డర్
మరియు
మరడాని సూర్యకుమారి
...జడ్జిమెంట్‌డెటార్

To,
JDR:-
మరడాని సూర్యకుమారి, W/o Late సత్యనారాయణ, Door No.74-13/1-12/1, R.T.Cకాలనీ, రామాలయం రోడ్డు, పడమట, విజయవాడ టౌన్, కృష్ణాజిల్లా ప్రస్తుతం NTR.విజయవాడ జిల్లా.

ఇందలి J.D.R కు పై నెంబరు E.P లో క్రయ దస్తావేజు వ్రాసి, రిజిష్టరు చేయమని పలుమార్లు నోటీసులు పంపగా సదరు నోటీసులు తీసుకొనకుండ కాలయాపన చేయుచు, త్రిప్పి పంపించుచున్నారు. సదరు JDR కు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు అమలు జరుపవలసినదిగాను, JDR ను ది.17-03-2023వ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10-30ని॥లకు వ్యక్తిగతంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలసినదిగాను, లేని యెడల E.P గ్రంథము మీ పరోక్షముందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

బై ఆర్డర్ ఆఫ్ కోర్టు
వాయిదా:17-03-2023

**శీలాం వెంకట సాంబశివరావు,**
**అడ్వకేటు, గన్నవరం,**
**కృష్ణాజిల్లా, సెల్:934620779**

## గ్రామ పంచాయతి కార్యాలయం - ఐనపూరు
**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం. Nil/2023 తేది:07/3/2023

కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం ఐనపూరు గ్రామపంచాయతి పరిధిలో 2023-24 సం॥మునకు ఈ ది దిగువ తెల్పిన పనులు నర్వహణకు గాను ది. 17-3-2023న ఉదయం గం. 11.00 లకు పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరిచబడి అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షంలో గం. 2.00లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వరుస సంఖ్య | పని వివరము | కాలము | ధరావత్తు రు |
|---|---|---|---|
| 1. | PWS ట్యాంకు ఆపరేటరు పని చేయుటకు ఒక వ్యక్తి సేవలు | ది. 1-04-2023 To 31-03-2024 | గ్రూపు టెండర్లుకు రు 5000/-లు (or) |
| 2. | స్వీపరు పనికి ఒక వ్యక్తి సేవలు | " | వ్యక్తిగత టెండర్లుకు రు |
| 3. | వీధి దీపాలు రిపేర్లకు ఒక వ్యక్తి సేవలు | " | 1000/-లు, (or) హామీ పత్రం |

**గమనిక:-** ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటరు టెండర్లు అనుభవం వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి టెండర్లు ఆమోదించబడును.

**సం// శ్రీ KBVNM స్వామి**
**పంచాయతి కార్యదర్శి**
**గ్రామ పంచాయతి, ఐనపూరు**

## గ్రామ పంచాయతి కార్యాలయం - కూడేరు
**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం. Nil/2023 తేది: 07/3/2023

కృష్ణా జిల్లా, పమిడిముక్కల మండలం, కూడేరు గ్రామపంచాయతి పరిధిలో 2023-24 సం॥మునకు ఈ ది దిగువ తెల్పిన పనులు నర్వహణకు గాను ది. 16-3-2023న ఉదయం గం. 11.00 లకు పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరిచబడి అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షంలో మధ్యాహ్నం గం. 12.00లకు టెండర్లు తెరువబడును. మిగిలిన వివరములు కార్యాలయము పని చేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వరుస సంఖ్య | పని వివరము | కాలము | ధరావత్తు రు |
|---|---|---|---|
| 1. | PWS ట్యాంకు ఆపరేటరు పని చేయుటకు ఒక వ్యక్తి సేవలు | ది. 1-04-2023 To 31-03-2024 | గ్రూపు టెండర్లుకు రు 5000/-లు (or) |
| 2. | స్వీపరు పనికి ఒక వ్యక్తి సేవలు | " | వ్యక్తిగత టెండర్లుకు రు |
| 3. | వీధి దీపాలు రిపేర్లకు ఒక వ్యక్తి సేవలు | " | 1000/-లు, (or) హామీ పత్రం |

**గమనిక:-** ఎలక్ట్రీషియన్ మోటారు ఆపరేటరు టెండర్లు అనుభవం వున్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు గ్రామపంచాయతీ ఆమోదం లోబడి టెండర్లు ఆమోదించబడును.

**సం// శ్రీ KBVNM స్వామి**
**పంచాయతి కార్యదర్శి**
**గ్రామ పంచాయతి, కూడేరు**



# అంకెల గారడీగా విఎంసి బడ్జెట్ అంచనాలు : బాలస్వామి

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** విజయవాడ నగర పాలక సంస్థ 2023-24 బడ్జెట్ అంకెల గారడీగా ఉందని కార్పొరేషన్లో టిడిపి ఫ్లోర్‌లీడర్ నెలిబండ్ల బాలస్వామి విమర్శించారు. ఆటోనగర్‌లోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలపై పెనుభారం మోపే విధంగా బడ్జెట్‌ను రూపొందించారన్నారు, చెత్త, ఆస్తి పన్నులు, డ్రైనేజి, మంచినీటి ఛార్జీలు విపరీతంగా పెంచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రెవెన్యూ ఆదాయంలో 35 శాతం పన్నుల వసూలును రూ.303 కోట్లుగా అంచనా వేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన గ్రాంట్లు రూ.50, రూ.100 కోట్లని చెప్పి కేవలం రూ.22 కోట్లు చూపారని ఎద్దేవా చేశారు. ఈ మీడియా సమావేశంలో కార్పొరేటర్లు వీరమాచనేని లలిత, చెన్నగిరి రామ్మోహనరావు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE MACT CUM IX ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD.**
OP No. 1393 of 2021

BETWEEN :-
K.Vankateshwarlu
...Petitioner
AND
K.Anila and others.
...Respondents.

To
K. Anila S/o. K.Hari Prasad,aged major occ : owner of Car B.NO.AP-16-CX-1516,R/o H.No. 6-180/1,Opp. Harsha Residency,Gujara road, Mudinepalli, Gudivada, Krishna Dist.
...R. 1
2. Rama Nageshwar Rao S/o Kami Naidu aged major occ : Driver R/o Vijayawada Urban, Vijayawada, Krishna Dist.
...R. 3.

PLEASE TAKE notice that the above case filed for compensation under motor vehicle act, against you and others by the petitioner and the said case has been posted to15-3-2023 for your appearance before this Hon'ble court therefore you are hereby summoned to appear before the above cited Hon'ble Court on **15-3-2023** at **10.30**AM either in person or through duly instructed advocate failing which an exparte order will be passed against you.

// BY ORDER OF THE COURT//

MAMIDI SRINIVAS,
Advocate,
R/o Flat No.203, R.K. Residency,
Medipally,Uppal, Hyderabad.
Cell : 919010025560

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గుడివాడ**
**ఓ.యస్.నెం. 210/2021**

మామిళ్ళపల్లి వీరనారయణరెడ్డి ...వాది
మరియు
1)వట్టిప్రోలు దేవదాన రత్నకుమార్
2) డా॥ దేవర యాదిద్య ...ప్రతివాదులు

పై ప్రతివాదులులో 1 వ ప్రతివాది అయిన వట్టిప్రోలు దేవదాన రత్నకుమార్ S/o.వెంకటరత్నం, ప్లాట్ నెం.405, సిబిఆర్ రెసిడెన్సీ, ఏలూరు రోడ్డు, Telephone Exchange ప్రక్క గుణదల విజయవాడ NTR District వారి హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.14-03-2023వ తేదిన వాయిదా వేసినారు. యిందులో 1వ ప్రతివాది స్వయంగా గాని న్యాయవాది గారి ద్వారా గాని ఉదయం 10-30ని॥లకు హాజరు కావలయునని. లేనిచో మీ పరోక్షంలో మీకు వ్యతిరేకంగా దావా విచారణ చేయబడునని తెలియపర్చుడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ప్రకటన జారీ చేయడమైనది)

**ఇట్లు**
**దగాని సత్యనారాయణ,**
**న్యాయవాది,**
**గుడివాడ,**
**సెల్:9441071930**

## గ్రామ పంచాయతీ కార్యాలయం - ఉప్పులూరు
**టెండర్ ప్రకటన** **తేది: 08-03-2023**

కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, ఉప్పులూరు గ్రామపంచాయతీ నందు ఈ క్రింది వివరించిన పనులు చేయుటకుగాను ఆసక్తిగల వారి నుండి ది. 14-03-2023 తేదిన ఉ॥ 11.00 గంటల నుండి 11.30 ని॥ల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారి నుండి సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నము 12.30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు కార్యాలయం పని వేళల యందు తెలుసుకొనవలెను.

| వ.నెం. | పని వివరము | పని కాలం | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ట్యాంకు ఆపరేటర్ (2) | 01-04-2023 నుండి 31-03-2024 వరకు | రూ. 1,000/- |
| 2. | పారిశుద్ధ్యం పనివారు (15) | 01-04-2023 నుండి 31-03-2024 వరకు | రూ. 1,000/- |
| 3. | ఎలక్ట్రిషియన్ (1) | 01-04-2023 నుండి 31-03-2024 వరకు | రూ. 1,000/- |
| 4. | పంపు మెకానిక్ (ఫిట్టర్) 1 | 01-04-2023 నుండి 31-03-2024 వరకు | రూ. 1,000/- |
| 5. | ట్రాక్టర్ డ్రైవర్ (1) | 01-04-2023 నుండి 31-03-2024 వరకు | రూ. 1,000/- |

**గమనిక:** 1. గతంలో పని చేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును.
2. గ్రామపంచాయితీ నిధుల నిల్వను బట్టి జీతాలు ఇవ్వబడును.
3. టెండర్ స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏకారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామపంచాయితీకి కలదు.

**సం॥ శ్రీమతి లాం సోనియా**
**సర్పంచ్,**
**గ్రామపంచాయతీ, ఉప్పులూరు**

**సం॥ టి.శ్రీనివాస్,**
**పంచాయతీ కార్యదర్శి**
**గ్రామపంచాయతీ, ఉప్పులూరు**

## గ్రామ పంచాయతీ కార్యాలయం - బుద్దవరం
**టెండర్ ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం: 24/2023** **తేది: 06-03-2023**

కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, బుద్ధవరం గ్రామ పంచాయతీ పరిధిలో 2023-2024 సం. నకు 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గానూ వ్యక్తిగత టెండర్లు లేదా ఏజెన్సీ పద్ధతిపై గానీ రోజువారి రేటు కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుటకు 25 వ్యక్తుల సేవలు అవసరమైనందున సీల్డు టెండర్లును బుద్ధవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది. 13-03-2023వ తేదిన సోమవారం ఉదయం గం. 11.00 ల నుండి 12.00 గం.ల వరకు టెండర్లు స్వీకరించబడును. సదరు స్వీకరించబడిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం॥ 2:00ల నుండి 2.30 గం.లకు టెండర్ దారుల సమక్షమున పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ లేక వారి తరుపు అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

కావున సదరు టెండరు లలో పాల్గొనదలచిన వారు పంచాయతీ కార్యదర్శి వారి షరతులకు లోబడి నిర్ణీత టెండర్ ధరావత్తు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరములు కొరకు గ్రామ పంచాయతీ కార్యాలయము పని వేళలయందు సంప్రదించి సమాచారము తెలుసుకోనవలయును.

| వ.నెం | పని వివరములు | కావలసిన వ్యక్తులు సంఖ్య | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ప్రజారోగ్యం-పారిశుధ్యము నిర్వహణ పనులు నిర్వహించుట (ట్రాక్టర్ డ్రైవర్-2) | 20 | రూ. 5000/- |
| 2. | రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ పనులు నిర్వహించుట | 4 | రూ. 5000/- |
| 3. | వీధి దీపముల రిపేరులు మరియు నిర్వహణ పనులు నిర్వహించుట | 1 | రూ. 5000/- |

**<u>నోట్:</u>-** 1) గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును.
2) గతములో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**సం// శ్రీ బి.సత్యబాబు**
**పంచాయతీ కార్యదర్శి**
**గ్రామ పంచాయతీ, బుద్ధవరం**

## గ్రామ పంచాయతి కార్యాలయం - మంగొల్లు
**వత్సవాయి మండలం, ఎన్‌టిఆర్ జిల్లా**
**టెండరు నోటీసు** **తేది: 9-03-2023**

కృష్ణాజిల్లా, వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామపంచాయితీ ఏరియాలో కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01.04.2023 నుండి 31-03-2024 వరకు మంచినీటి సరఫరా పనులు, వీధి దీపాల రిపేరు పనులు మరియు సానిటేషన్ పనులు చేయుటకు గాను 3 వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు గాను ది: 15-03-2023న ఉదయం గం. 10.00 ల వరకు గ్రామ పంచాయతి కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే కాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. దరావత్తు చెల్లించని టెండర్లు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. రాబడిన టెండర్లును హాజరైన టెండరు దార్ల సమక్షంలో సాయంత్రం గం. 2.00 లకు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.సం. | పని వివరములు | కావలసిన వ్యక్తులు | కాల పరిమితి | డిపాజిట్ |
|---|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా పనులు | 1 | 1.04.2023 నుండి | 1000/- |
| 2. | వీధి దీపాల రిపేర్ పనులు | 1 | 31.03.2024 వరకు | అక్షరాల ఒక |
| 3. | సానిటేషన్ పనులు | 1 | | వెయ్యి రూపాయలు |

**నోట్:** పంచాయతి నిధులను బట్టి పేమెంట్ చెయ్యబడును.

**సం// అన్నేపాక ప్రణీత**
**సర్పంచ్**
**గ్రామ పంచాయతి, మంగొల్లు**

**సం// ఎస్‌కె. చాందా సాహెబ్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయతి, మంగొల్లు**

## గ్రామ పంచాయతి కార్యాలయం - భీమవరం
**వత్సవాయి మండలం, ఎన్‌టిఆర్ జిల్లా**
**టెండరు నోటీసు** **తేది: 9-03-2023**

ఎన్‌టిఆర్‌జిల్లా, వత్సవాయి మండలం, భీమవరం గ్రామపంచాయితీ ఏరియాలో కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01.04.2023 నుండి 31-03-2024 వరకు మంచినీటి సరఫరా పనులు మరియు వీధి దీపాల రిపేరు పనులు మరియు శానిటేషన్ పనులు చేయుటకు గాను 5 వ్యక్తుల సేవలు వినియోగించుకొనుటకు గాను ది: 15-03-2023న మధ్యాహ్నం గం. 2.00 ల వరకు గ్రామ పంచాయతి కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే కాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. దరావత్తు చెల్లించని టెండర్లు సకాలములో రాని టెండర్లు స్వీకరించబడవు. రాబడిన టెండర్లును హాజరైన టెండరు దార్ల సమక్షంలో సాయంత్రం గం. 3.00 లకు టెండర్లు తెరవబడును. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళలో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.సం. | పని వివరములు | కావలసిన వ్యక్తులు | కాల పరిమితి | డిపాజిట్ |
|---|---|---|---|---|
| 1. | మంచినీటి సరపరా పనులు | 1 | 1.04.2023 నుండి | 1000/- |
| 2. | వీధి దీపాల రిపేర్ పనులు | 1 | 31.03.2024 వరకు | అక్షరాల ఒక |
| 3. | పారిశుధ్యం పనులు | 3 | | వెయ్యి రూపాయలు |

**నోట్:** పంచాయతి నిధులను బట్టి పేమెంట్ చెయ్యబడును.

**సం// భీమాల సుజాత వెంకట్**
**సర్పంచ్**
**గ్రామ పంచాయతి, భీమవరం**

**సం// ఎస్‌కె. చాందా సాహెబ్**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామ పంచాయతి, భీమవరం**

# జిల్లావ్యాప్తంగా మహిళలకు ఘనసత్కారం

ప్రజాశక్తి-యంత్రాంగం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారంనాడు వివిధ రంగాల్లో కృషిచేస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమాలు పెద్దఎత్తున జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు సమాజానికి మహిళలు చేస్తున్న కృషిని అభినందించారు. ఉయ్యూరు :** పట్టణంలోని రోటరీ, ఇన్నర్ వీల్ క్లబ్, బీమా జువెలరీస్ విజయవాడ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ డి సుధారాణి (చెరకు పరిశోధన కేంద్రం,ఉయ్యూరు) ని సన్మానించారు. రోటరీ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, ఇన్నర్ వీర్ క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్ వాణి, రోటరీ సెక్రటరీ నాగ సుబ్రహ్మణ్యం, రోటరీ, ఇన్నర్ వీల్, బీమా జ్యువలరీ సిబ్బంది పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్ :** మహిళల హక్కులను కాపాడటానికి క్రింద స్థాయి నుండి సుప్రీంకోర్టు వరకు నిరంతరం న్యాయ ప్రక్రియ కొనసాగుతోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి.ఆర్ కృష్ణయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, లేడీ యంప్తుల్ ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఐనంపూడి ఆనంద కుమార్ అధ్యక్షతన సభ జరిగింది. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఏ. పద్మ, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, కళాశాల పూర్వ విద్యార్థిని రాజమండ్రి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.జయప్రద సందేశాలు ఇచ్చారు. అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. **గన్నవరం :** మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా రాణించాలని విజయవాడ చిల్డ్రన్స్ స్కూల్స్ అండ్ ట్యుటోరియల్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ నందు జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. రజిని, అమీరున్నిసా, నిర్మల, రాణి, సుకన్య, నాగ తులసి, శైలజ, కృష్ణవేణి, చందనలను సన్మానించారు. కరస్పాండెంట్ షేక్ ఇమామ్,షేక్ జాకీర సుల్తానా, షేక్ హసీనా, జయశ్రీ, రాణి, సునీత, భానుశ్రీ, రామరాజు, రామభద్రరాజు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **గుడివాడ :** శ్రీకష్ణ యాదవ సేవా సంఘం,ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వ్యవసాయ్యశాఖ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో మహిళా అధికారులు ఎడిఎన్ రమాదేవి, ఎఓ బి.అనంతలక్ష్మి, పెదపారుపూడి ఎస్ఐ నాగకళ్యాణి, ట్రాఫిక్ ఎస్.ఐ వి.భాగ్యవతిలను ఘనంగా సత్కారించారు. పల్లపోతు వెంకటనాగబాబు, విశ్వంశెట్టి కృష్ణకిషోర్, కిరణ్, బొగ్గవరపు తిరపతయ్య, శ్యామలరావు, బొగ్గవరపు గోపి, పి.శ్రీనివాసరావు, యలమర్తి కష్ణారావు, కొల్లాబత్తుల రామకష్ణ, జాజుల తాతారావు పాల్గొన్నారు. **మోపిదేవి :** మోపిదేవి గ్రామ పంచాయతీ సర్పంచ్ నందిగం మేరీ రాణిని కేడీసీసీ బ్యాంకులో ఘనంగా సత్కరించారు. కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఎన్ త్రివిక్రమ్ సన్మానించారు. మండలంలోని పిఎసిఎస్ ల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఎంపీపీ తుంగల సుమతీదేవి, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, రామకోటిపురం సర్పంచ్ ముడిమి లక్ష్మీ తిరుపతమ్మ, ఎంపీటీసీ సభ్యులు గోళ్ల కృష్ణకుమారి, అవనిగడ్డ స్వర్ణకుమారిలను సన్మానించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, దివి ఎఎంసి చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, వైసిపి అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్‌లు నలుకుర్తి పృథ్వీరాజు, సైకం బాబూరావు, ఉప సర్పంచ్ కోడూరు సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ గాజుల జయ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ నియోజకవర్గ స్థాయిలో మహిళలను ఘనంగా సన్మానించారు బందరు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత, నియోజకవర్గ అధ్యక్షురాలు బండే నాగ వెంకట కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాణిలతోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు గురువాక శేషుబాబు ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. 156 క్రియాశీల సభ్యత్వాలు చేర్పించిన బచ్చు కృష్ణకుమారి, బండే నాగమల్లేశ్వరి, మత్తి శివపార్వతిలను అభినందించారు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు. ఎస్వీఎల్ క్రాంతి కళాశాలలో కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షురాలు దుట్టా వసుమతిని కూడా సన్మానించారు మహిళా అధ్యాపకులు, సిబ్బందిని అభినందించారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళలను ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో శేషగిరిరావు మాట్లాడారు. **చల్లపల్లి :** కెడిసిసి బ్యాంక్ సిబ్బంది చల్లపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చల్లపల్లి బ్రాంచ్ మేనేజర్ వై. నాగరాజు కుమారి, అసిస్టెంట్ మేనేజర్ ఎస్. శిరీష, సిబ్బంది బి. నరీష, ఏ. దేవికరాణి, సిహెచ్ వి నాంచారమ్మ, చల్లపల్లి పిఎసిఎస్ సిబ్బంది చిన్ని, స్వాతి లను పిఎసిఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతారామారావు ( ఫణి), కార్యదర్శి తోట కృష్ణారావు సన్మానించారు. పిఎసిఎస్ పర్సన్ వేముల ఏడుకొండలు, రైతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆప్కాబ్ బ్రాంచి కార్యాలయంలో మేనేజర్ మునిపల్లి అశోక్, వక్కలగడ్డ సర్పంచ్ వల్లూరు ఉమా మాట్లాడారు. మహిళా నేత బొందలపాటి లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** స్థానిక అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య అండ్ చెరకు రైతుల సిద్ధార్థ కళాశాల (ఎజి అండ్ ఎస్‌జి) వాకర్స్ అసోసియేషన్, పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తుల ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటే శ్వరరావు, పూర్ణచంద్రరావు, నూకల సాంబశివరావు, బాపిరాజు, కిషోర్, వినయ్ కుమార్, కస్తూరి సూర్యకుమారి ఇతర సభ్యులు వైద్యులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యలో అధ్యక్షుడు సత్యకిషోర్, కార్యదర్శి నల్ల శ్రీనివాసరావు, కుటుంబరాజు, సాంబశివరావులు మహిళలను సత్కరించారు. ఏజీఅండ్ ఎస్ఎజి డిగ్రీ కళాశాల మహిళా అధ్యాపకులు, సిబ్బంది ఆధ్వర్యంలో పాల్గొన్నారు. మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ మాజీ అసిస్టెంట్ డైరెక్టర్ రావూరి లక్ష్మీ అన్నపూర్ణాదేవి, సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. నగరపంచాయతీ ఆధ్వర్యంలో చైర్మన్ వి.సత్యనారాయణ, కమిషనర్ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు పలువురు మహిళా కౌన్సిలర్లను సత్కరించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్త డి.సుధారాణిని సత్కరించారు. క్లబ్ అధ్యక్షురాలు వాణి తదితరులు పాల్గొన్నారు. డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో నగరపంచాయతీ వైస్ చైర్మన్ అర్షతున్నీసా, గుడిగుంట సర్పంచ్ గెత్తం అనుపమ, బ్యాంకు మేనేజర్ కోటేశ్వరావు, ఏజీఎం గణేశ్, పాలడుగు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో కెడిసిసి మేనేజర్ యలవర్తి నాగరాజుకుమారి,చల్లపల్లి ఇండియన్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ పావని ముఖ్య అతిథులుగా మాట్లాడారు. విజేతలకు బహుమతులను అందజేశారు గ్రామ సంఘం లీడర్లు , వివోఏలు, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు. **కోడూరు :** కెడిసిసి కోడూరు బ్రాంచ్ ఆధ్వర్యంలోకోడూరు మండలంలోని విశ్వనాథపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ తోట వెంకట నాంచారమ్మ, పలువురు ఖాతాదారులను ఘనంగా సత్కరించారు. కోడూరు బ్రాంచ్ మేనేజర్ కె.సుధీర్ సందేశం ఇచ్చారు. సూపర్‌వైజర్ పి.వంశీకృష్ణ, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్ :** స్థానిక గాంధీనగర్‌లో మానవ హక్కుల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ తంటేపూడి కవిత, క్రీడాప్రాథికార సంస్థ అధికారిణి ఝూన్సీ, దిశా హెడ్ కానిస్టేబుల్ స్వాతి మాట్లాడారు. అమ్మిరెడ్డి రజిని అధ్యక్ష వహించారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ లను సన్మానించారు. బాలాజీ విద్యాలయం హైస్కూల్ విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు రామిశెట్టి వాణిశ్రీ, పర్నం సతీష్, గురివిందపల్లి విజయబాబు, హెల్త్ డిపార్ట్మెంట్ డి సుబ్బారావు, మహిళ ఆటోడ్రైవర్ దివ్య, కోడాలి సూధిర్, నందు, ప్రభుత్వ వైద్యురాలు నీలిమ, కేకేఆర్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ సింహాచలం నాయుడు, కావ్య, ఫణి, సాంబ, నాని, శ్యామ్ పాల్గొన్నారు, **గుడ్లవల్లేరు :** ఇంజనీరింగ్ కళాశాలలో మహిళ సాధికారిక విభాగం, టెక్ డాక్ ఐఐసీ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినిలకు వివిధ సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ తెలిపారు. డాక్టర్ యలమంచిలి రోజా, డాక్టర్ చింతపల్లి సుగుణవతి ఎవఓవష్ణుఎవనెఅ. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎంఆర్సిహెచ్ శాస్త్రి, డాక్టర్ పి రవీంద్రబాబు, డాక్టర్ బి కరుణ కుమార్ పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్ :** భావ తరంగిణి సాంస్కృతిక సంస్థ స్థానిక మహతి కళా వేదికలో జరిగిన సభలో ప్రముఖ న్యాయవాది లయన్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడారు. సభకు అధ్యక్షత వహించిన వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ విడియాల చక్రవర్తి అధ్యక్షత వహించి మాట్లాడారు. సంస్థల ప్రతినిధులు సింగరాజు కళ్యాణి, కర్రెడ్ల సుశీల, కాళీపట్నపు ఉమ, రాధిక సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. తొలుత భవిష్య రచనా దర్శకత్వంలో జరిగిన చంటోడి పెళ్లి హాస్యనాటిక శ్రోతలను కడుపుబ్బా నవ్వించింది. నాటిక దండిభొట్ల దత్తాత్రేయశర్మ, ఏఎస్ఎం ప్రసాద్, పి శాంతి వివిధ పాత్రలలో ప్రతిభను ప్రదర్శించగా, సిహెచ్ మేఘశ్యామ్ స్త్రీ పాత్రలో అద్భుతంగా అభినయించారు. సభలో శ్రీ సరస్వతీ కళా సమితి కార్యదర్శులు జి రాంబ్రహ్మం, చలమలశెట్టి నరసింహారావు, అధ్యాపకులు విద్యాధర్, పాల్గొన్నారు. ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సరిత, చిరివెళ్ళ సంధ్యారాణీ, వసంత కుమారి, నల్లబోలు కుమారిలను సత్కరించారు.

## మహిళాభ్యున్నతికి సిఎం పెద్దపీట

### జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

**కలెక్టరేట్ (కృష్ణా) :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళలకు పెద్ద పీట వేయబట్టే నేడు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. కృష్ణాజిల్లా ప్రజాపరిషత్‌లో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ హారిక మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే జగనన్న ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని, మహిళా సాధికారత సాధించుటకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. చట్టసభల్లో స్థానిక సంస్థల్లో 50 శాతం పైగా పదవుల్లో మహిళలకే అవకాశం కల్పిస్తున్నారన్నారు. సమాజంలో స్త్రీ పురుషులు సమానమే అనే భావం కలిగి ఉండడం ద్వారా అభివద్ధి సాధ్యమన్నారు. జిల్లాలో మహిళా సాధికారత సాధనకై మహిళల స్వయం ఉపాధికి కొన్ని మండలాల్లో జిల్లా పరిషత్ ద్వారా సబ్సిడీపై ఎనిమిది వందల కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. ఃడిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి మాట్లాడారు. అనంతరం మహిళా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులను ఉప్పాల హారిక ఘనంగా సత్కరించారు. జెడ్పీటీసీలు, ఎంపీపీలు, నగర కార్పొరేటర్లు, జెడ్పీ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. ఎస్తేరు రాణి కూచిపూడి నృత్యం విశేషంగా ఆకట్టుకుంది. ఆటల పోటీల్లో విజేతలకు మెమెంటోలు అందజేశారు.



మచిలీపట్నం అర్బన్‌లో
























## మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



**ప్రజాశక్తి-వన్‌టౌన్:** లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ ఆధ్వర్యంలో ఇటీవల శిక్షణ పొందిన 30 మంది మహిళలకు మహిళా దినోత్సవం సందర్భంగా రాకేష్ పబ్లిక్ స్కూల్ వద్ద కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వన్‌టౌన్ ప్రాంతంలో గత 20 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ క్లబ్‌కు ఓ మంచి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బంక సుబ్రహ్మణ్య, గవర్నర్ శాంతి, డిస్ట్రిక్ లీడర్స్ ఆంజనేయులు, ప్రసాద్, లయన్ ఎన్.వి.రావు, బిఎస్‌కె పట్నాయక్, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు.

## మహా కుంబాభిషేకం బ్రోచర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** సివిఆర్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి పక్కనున్న శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ఏప్రిల్ 27వ తేదీన జరిగే సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంబాభిషేకం మహోత్సవ బ్రోచర్ మేయర్ భాగ్యలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శక్తి పీఠాధిపతి కరుమారి దాసు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



పీఠాధిపతి దాసు మాట్లాడుతూ ఏప్రిల్ 27 నుండి మే 3 తేదీ వరకు జరిగే కుంభాభిషేకంలో శ్రీ కంచికామకోటి పీఠాధీశులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో దుర్గగుడి స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాదశర్మతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. చండీ యాగ ప్రాంగణంలో 70 అడుగులు ఎత్తులో మహా చండీ ప్రతిమను ప్రతిష్ఠ చేయనున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జ్ఞానేష్ పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి-వీరులపాడు:** మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే సమాజాభివద్ధి సాధ్యమని ఎన్‌ఆర్‌సిఎస్ బ్యాటరీ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఆరధర్ పెరేరా పేర్కొన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా నరసింహారావుపాలెం




గ్రామంలో రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్ విజయవాడ సౌజన్యంతో ఉచిత రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీలో పనిచేసే సిబ్బంది 50 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ షరీఫ్, ప్రొడక్షన్ మేనేజర్ హరిబాబు, డిప్యూటీ మేనేజర్ నాగేశ్వరరావు, వైద్యులు పివి రమణరావు, మీరాసాహెబ్ పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్‌లుగా జ్యోత్స్న, సాత్విక

**ప్రజాశక్తి-కంచికచర్ల:** ప్రజలకు మంచినీటిని అంతరాయం లేకుండా అందించటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు పరిటాల, పేరకలపాడు గ్రామాల సర్పంచ్‌లు యద్దనపూడి ఆనందజ్యోత్స్న, మన్నే సాత్విక ఉత్తమ సర్పంచులుగా ఎంపికయ్యారు. మహిళా దినోత్సవం సందర్భంగా జలజీవన్ మిషన్ ప్రోగ్రాం మేనేజర్ రామశేషచార్యులు గ్రామ స్థాయిలో




పర్యటించి ఈ అవార్డుకు వారిని ఎంపిక చేసినట్లు డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం పరిటాల, పేరకలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జరిగిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మీర్జావలి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# రెయిన్‌బో ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె రన్




**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** నగరంలోని రెయిన్ బో ఆసుపత్రి ఆధ్వర్యంలో బిఆర్‌టిఎస్ రోడ్డులో 2కె రన్‌ను బుధవారం నిర్వహించారు. రన్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యంతో పాటు మహిళా సమస్యలపై అవగాహన కల్పించేందుకు రెయిన్‌బో హాస్పటల్ 2కె రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నేడు శాస్త్ర, సాంకేతిక, విద్య, వైద్య రంగాలలో ఎంతో మంది మహిళలు అగ్రభాగాన దూసుకు వెళ్తున్నారన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని మహిళలు ముందడుగు వేయాలన్నారు. ఎపి స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమాండెంట్ డాక్టర్ కె.ఎన్.రావు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతంగా ఉంటేనే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రెయిన్ బో హాస్పటల్ హెడ్ గుణశేఖర్ చౌదరి, డాక్టర్ ఉమ మిక్కిలినేని, డాక్టర్ మను జాస్తి, డాక్టర్ పల్లవి అట్లూరి, డాక్టర్ బి.సృజన, డాక్టర్ ఎస్.రాం ప్రసాద్, డాక్టర్ వి.వంశీ శివరామరాజు, రావి శ్రీనివాసరావు, సుమారు 400 మంది బాలికలు, మహిళలు ఈ రన్‌లో పాల్గొన్నారు.

### అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో

## మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ

**ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ:** అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా కేన్సర్ నిర్ధారణా పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ వీణ అక్కినేని తెలిపారు. కానూరులోని ఇనిస్టిట్యూట్‌లో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రూ.4 వేలు విలువ కలిగిన కేన్సర్ నిర్ధారణ పరీక్షలు రూ.999కే ప్యాకేజీ ద్వారా చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీలో మమ్మోగ్రామ్, పాప్ స్మియర్, సిబిపి, సీరమ్ క్రియాటినైన్, ఆంకాలజీ కన్సల్టేషన్ చేయనున్నట్లు తెలిపారు. అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ పి.వి.ఆర్. కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న




అత్యాధునిక వైద్య పరిజ్ఞానం సహయంతో కేన్సర్ వ్యాధిపై విజయం సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్.సుబ్బారావు, డాక్టర్ విక్రాంత్ ముమ్మినేని, డాక్టర్ విజయ్ కోడూరి, డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ రాజేష్ మల్లిక్, డాక్టర్ ధీరజ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-నందిగామ:** క్రీడల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు టిజోలా ఫుడ్ డెలివరీ, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నందిగామ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులకు, ఉద్యోగులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 11, 12 తేదీల్లో టిజోలా కప్ 2023 పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను నందిగామ ఎసిపి జి.నాగేశ్వరరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ సీఐ సతీష్, ఎస్సై పాండు దొర, టిజోలా ఫుడ్ డెలివరీ సీఈవో బలుసు సురేష్ పాల్గొన్నారు.




## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నగరంలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎ.ఎన్.కుసుమ కుమారి మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు డి.అపర్ణ, జిల్లా కార్యదర్శి పి.భవానీ, జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు వివిధ క్రీడా అంశాలపై పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

### ఆర్ఎంఎస్ వై డివిజన్లో

రైల్వే స్టేషన్ ఆవరణలోని ఆర్ఎంఎస్ వై డివిజన్ ఆధ్వర్యాన బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా ఉద్యోగులను డివిజన్ సూపరింటెండెంట్ మాధవరావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్లు అహ్మద్ ఆలీ, శ్రీనివాసరావు, హెచ్ఎస్ఎ కెవి రావు ఘనంగా సత్కరించారు. ఎల్ఎస్‌జి సూపర్ వైజర్ ఎ.సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, సిబ్బందిని అధికారులు శాలువాలతో సత్కరించారు.



ఆర్ఎంఎస్ వై డివిజన్లో మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న మాధవరావు, ఆలీ, శ్రీనివాసరావు, కెవి రావు

## వాస్తవానికి దూరంగా బడ్జెట్ అంచనాలు : టిపిఎ

**ప్రజాశక్తి-విజయవాడ:** గడిచిన రెండు, మూడు బడ్జెట్‌లలో చూపించినట్లు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రాంట్స్ రూపంలో విడుదల కావాల్సిన వందల కోట్ల నిధులు రాకపోయినా వాస్తవ అంచనాలకు భిన్నంగా గ్రాంట్స్ వస్తాయని నూతన బడ్జెట్‌లో




చూపించడం అత్యాసే అవుతుందని, ఫలితంగా అభివృద్ధి కుంటుపడుతుందని ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎంవి ఆంజనేయులు పేర్కొన్నారు. కౌన్సిల్‌లో గురువారం ప్రవేశపెట్టనున్న 2023-24 విఎంసి బడ్జెట్ తీరు తెన్నులపై స్థానిక బెల్లపు శోభనాద్రి గ్రంథాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు. వచ్చే విఎంసి బడ్జెట్ అంతా పన్నుల భారం, వాస్తవ అంచనాలకు భిన్నంగా తయారు చేసినట్లుగా విధితం అవుతుందని పేర్కొన్నారు. రాబోయే వార్షిక బడ్జెట్ గత అనుభవాలను పరిగణనలోకి తీసుకున్నట్లుగా లేదని, రాని గ్రాంట్లను కూడా వస్తాయని చూపించడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు వి.సాంబిరెడ్డి, నాయకులు విఎస్ రామరాజు పాల్గొన్నారు.

## నదిలో మహిళల ఈత విన్యాసం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున అవార ఈతశిక్షణ, ప్రాణరక్షణ అకాడమీలో శిక్షణ పొందుతున్న మహిళలు, బాలికలు కష్ణానదీ అడ్డంగా 1.5 కిమీ ఈదారు. మహిళా శిక్షకురాలు శకుంతలాదేవి సమన్వయపరిచిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో వీరు నదీ దక్షిణ తీరాన బయలుదేరి, అవార ద్వీపం చుట్టు తిరిగి వచ్చారు. ఈబందంలో 9ఏళ్ల బాలికల నుండి 70 ఏళ్లు దాటిన వద్దమహిళలు ఉండటం విశేషం. వారినందరినీ అవార వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త ప్రొఫెసర్ అజయ్ కాట్రగడ్డ సత్కరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి బహుమతులు ప్రదానం చేశారు.



## పారిశుధ్య కార్మికులకు సత్కారం

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** మహిళా దినోత్సవం సందర్భంగా సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రైన్స్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో మునిసిపల్ పారిశుధ్య కార్మికులను బుధవారం ఘనంగా సత్కరించారు. కార్మికులకు నూతన వస్త్రాలు, అవసరమైన ఇతర వస్తువులను పాఠశాల యాజమాన్యం అందజేసింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సుధా ప్రవీణా ముక్తేవి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆటలు పాటల పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాగునీరందించాలని వినతి

**ప్రజాశక్తి-వత్సవాయి:** డివిఆర్ బ్రాంచ్ కెనాల్, బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ ఇరిగేషన్ సిఇని కోరారు. ఈ మేరకు బుధవారం వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ మొక్కజొన్న, మిర్చి పంటలు నీటి ఎద్దడి వల్ల దెబ్బతింటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం హుస్సేన్, వడ్లమూడి రాంబాబు, కానూరి కిశోర్, ఉయ్యూరి అప్పారావు, జామ ఆనందరావు, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కర్రి చిన్న, నర్మనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చెక్క కొర్లయ్య సంతాప సభ

**ప్రజాశక్తి-సింగ్‌నగర్:** సిపిఎం కార్యకర్త చెక్క కొర్లయ్య సంతాప సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సింగ్‌నగర్‌లో జాలర్ల కుల సంఘానికి పెద్దగా వ్యవహరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కొర్లయ్య పని చేశారన్నారు. సీపీఎం అభిమానిగా రిక్షా వర్కర్స్ యూనియన్‌లో క్రియాశీలక పాత్ర వహించారన్నారు. పెద్ద కుమారుడు చెక్క తాతారావు ప్రజానాట్యమండలి కళాకారునిగా, యువజన సంఘం, పార్టీలో, వివిధ బాధ్యతల్లో పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంటర్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, నగర కమిటీ సభ్యులు సిహెచ్ శ్రీనివాస్, డివైఎఫ్ఐ సెంట్రల్ కార్యదర్శి నిజాముద్దీన్, పిఎన్ఎం నాయకులు అమీర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో స్నానానికి దిగిన యువకుడు మృతి

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం ఫెర్రీ కృష్ణానదిలో మంగళవారం రాత్రి స్నానానికి దిగినకొండపల్లి కోటయ్యనగర్‌కు చెందిన మనోహర్ (29) మృతిచెందాడు. రాత్రి 8 గంటల సమయంలో ఫెర్రీకి వెళ్లిన మనోహర్ సైకిల్ ఒడ్డున పెట్టి నదిలో స్నానానికి దిగినట్లు స్థానికులు తెలిపారు. ఇంటికి ఎంతకూ రాకపోవడంతో సైకిల్, ఫోన్, దుస్తులు ఫెర్రీ ఒడ్డున ఉన్నట్లు తెలుసుకున్న మనోహర్ తల్లిదండ్రులు ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బుధవారం మనోహర్ మృతదేహన్ని పోలీసులు వెలికి తీశారు. మనోహర్ విటిపిఎస్‌లో ఒక కాంట్రాక్టర్ వద్ద పని చేస్తున్నాడు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.